RNI : TGMUL/25/A1386

# తొలి అక్షరం

మా అక్షరమే - మీ అయుధంగా...

చైర్మన్& చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

www.tholiaksharam.com

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 02 సంచిక - 261 పేజీలు - 09 గురువారం 14 ఆగస్టు 2025

## గోల్కొండ కోటను సందర్శించిన సిఎస్

● పంద్రాగస్ట్ ఏర్పాట్లపై సమీక్ష

**తొలి అక్షరం/హైదరాబాద్,ఆగస్ట్13:** స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు గోల్కొండ కోట్ ముస్తాబు అవుతోంది. ఓ వైపు వర్షాలు కురుస్తున్నా ఏర్పాట్లు సాగుతున్నాయి. 15న స్వాతంత్ర దినోత్సవ వేడుకలు జరిగే గోల్కొండ కోటలో నేడు జరిగిన ఫుల్ డ్రెస్ రిహార్సల్స్‌నురాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణా రావు పరిశీలించారు. అధికారులతో కలసి ఆయన బుధవారం గోల్కొండకోటను సందర్శించారు. అధికారులకు పలు సూచనలు చేశారు.



## సుప్రీంకోర్టు సంచలన తీర్పు

గవర్నర్ కోటా ఎమ్మెల్సీల నియామకం రద్దు

కోదండరాం, అలీఖాన్ నియామకం చెల్లదు

గవర్నర్ నియామకంపై దాసోజ్ శ్రవణ్ పిటిషన్

తదుపరి విచారణ సెప్టెంబర్ 17కు వాయిదా



**తొలి అక్షరం/న్యూఢిల్లీ, ఆగస్టు 13:** సుప్రీం కోర్టు సంచలన తీర్పు వెలువరించింది. తెలంగాణలో గవర్నర్ కోటా ఎమ్మెల్సీ నియామకాలపై సుప్రీంకోర్టు సంచలన తీర్పు వెలువరించింది. గవర్నర్ కోటాలో నియమితులైన ఎమ్మెల్సీ కోదండరాం, అలీఖాన్ నియామకం రద్దు చేస్తూ.. సుప్రీం ధర్మాసనం ఉత్తర్వులు జారీ చేసింది. బీఆర్ఎస్ నేతలు దాసోజు శ్రవణ్, సత్యనారాయణ పిటిషన్‌లపై విచారణ చేపట్టిన న్యాయస్థానం కోదండరాం, అలీఖాన్ నియామకం రద్దు చేస్తూ ఆదేశాలు జారీ చేసింది. రెండు ఎమ్మెల్సీ స్థానాలలో తాజా నామినేషన్లు తమ తుది తీర్పుకి లోబడే ఉంటాయని సుప్రీంకోర్టు చెప్పుకొచ్చింది. కోదండరాం, అలీఖాన్‌లు తెలంగాణ గవర్నర్ కోటా ఎమ్మెల్సీలుగా నియామకం అయిన విషయం తెలిసిందే. అయితే వీరి నియామకం అక్రమంగా జరిగిందని.. దాసోజు శ్రవణ్, సత్యనారాయణలు గవర్నర్‌కు తెలిపారు. గవర్నర్ వీరి వాదనను తిరస్కరించడంతో.. సుప్రీంకోర్టును ఆశ్రయించారు. వారి నియామకాలపై విచారణ జరిపి నియామకాన్ని రద్దు చేయాలని బీఆర్ఎస్ నేతలు సుప్రీంను కోరారు. ఈ మేరకు బుధవారం విచారణ జరిపిన అత్యున్నత న్యాయస్థానం.. ఆగస్టు 14, 2024 తీర్పులో మార్పులు చేస్తూ.. వారి నియామకం చెల్లదని తీర్పును వెలువరించింది. తదుపరి విచారణను మిగతా2లో...

## అత్యవసర సేవలకు సిద్ధంగా ఉండాలి

- భారీ వర్షాల నేపథ్యంలో మంత్రి దామోదర ఆదేశం



**తొలి అక్షరం/హైదరాబాద్,ఆగస్ట్13:** రాష్ట్రానికి 3 రోజుల పాటు భారీ వర్ష సూచన ఉన్నందున ఆరోగ్యశాఖ అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని మంత్రి దామోదర రాజనర్సింహ సూచించారు. ఈ మేరకు బుధవారం ఉదయం ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులతో మంత్రి టెలీకాన్ఫరన్స్ నిర్వహించారు. హాస్పిటళ్ల సూపరింటెండెంట్లు, ఆర్ఎంవోలు, మెడికల్ ఆఫీసర్లు, డాక్టర్లు, మిగతా2లో...

## భారత్‌పై ట్రంప్ సుంకాల దాడి..

- అమెరికా వెళ్లనున్న ప్రధాని మోడీ!



**తొలి అక్షరం/న్యూఢిల్లీ: ఆగస్టు 13:** అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్.. భారత్ పై సుంకాల మీద సుంకాలు విధిస్తున్న నేపథ్యంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ యుఎస్ లో పర్యటించనున్నట్లు తెలుస్తోంది. రష్యా నుంచి ఆయిల్ కొనుగోలు ఆపేయాలంటూ.. మిగతా2లో...



## భారీ వర్షాలతో నిండుకుండలా సాగర్

- 26గేట్లు ఎత్తి నీటిని విడుదల చేసిన అధికారులు

**తొలి అక్షరం/నాగార్జునసాగర్,ఆగస్టు 13:** నాగార్జున సాగర్ జలాశయం నిండుకుండలా మారింది. దీంతో ప్రాజెక్టులో 26 గేట్లు- ఎత్తి నీరు విడుదల చేస్తున్నారు. జలాశయం వద్ద ఇన్‌ఫ్లో 2,28,601 క్యూసెక్కులు, ఔట్‌ఎలో 2,47,986 క్యూసెక్కులుగా ఉంది. నాగార్జునసాగర్ పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులు.. కాగా ప్రస్తుత నీటిమట్టం 589.20 అడుగులుగా నమోదైంది. పూర్తి నీటినిల్వ సామర్థం 312.04 టీ-ఎంసీలు.. కాగా ప్రస్తుతం 309.65 టీఎంసీలకు చేరింది. తెలంగాణ మిగతా2లో...

## రాఖీ పౌర్ణమి సందర్భంగా ఆర్టీసీలో రద్దీ

● మొత్తం 3.68 కోట్ల మంది రాకపోకలు ● అందులో 2.51 కోట్ల ఉచిత ప్రయాణాలు ● సంస్థ ఎండీ వీసీ సజ్జనార్ వెల్లడి



**తొలి అక్షరం/హైదరాబాద్,ఆగస్ట్13:** రాఖీ పౌర్ణమి సందర్భంగా తెలంగాణ ఆర్టీసీ బస్సులను మహిళలు పెద్ద ఎత్తున వినియోగించుకున్నారని.. ఆరు రోజుల్లో మొత్తం 3.68 కోట్ల మంది రాకపోకలు సాగించగా.. అందులో 2.51 కోట్ల ఉచిత ప్రయాణాలు ఉన్నాయని సంస్థ ఎండీ వీసీ సజ్జనార్ తెలిపారు. ఈ నెల 9న రాఖీ పండుగ రోజున 45.62 లక్షల మంది మహిళలు ప్రయాణించగా.. ఈ నెల 11న అత్యధికంగా 45.94 లక్షల మంది రాకపోకలు సాగించారని పేర్కొన్నారు. ఒక్కరోజులో ఇంతమంది మహిళలు ప్రయాణించడం ఇదే తొలిసారి అని పేర్కొన్నారు. గత ఏడాది రాఖీకి 2.75 కోట్ల ప్రయాణికులను గమ్యస్థానాలకు చేసిందని, ఈ ఏడాది 3.68 కోట్ల మంది రాకపోకలు సాగించారన్నారు. గతేడాదితో పోలిస్తే 92.95 లక్షల మంది ఎక్కువగా ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించారని.. ఈ ఏడాది మిగతా2లో...



## రెండేళ్లయినా ఆరు గ్యారెంటీలేవీ

ఎక్కడికైనా వెళ్లి ప్రజలను అడుగుదామా

డిప్యూటి సిఎం భట్టికి కెటిఆర్ సవాల్

**తొలి అక్షరం/హైదరాబాద్,ఆగస్ట్13:** డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ బుధవారం తన ఎక్స్ ఖాతా వేదికగా విమర్శలు గుప్పించారు. అందులోభాగంగా డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్కకు ఆరుగ గ్యారెంటీల వాగ్దానం గుర్తుందా ? అని ప్రశ్నించారు. 100 రోజులు కాదు.. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి మిగతా2లో...

## తెలంగాణ పట్ల కేంద్రం వివక్ష

అధునాతన ప్యాకేజీ కంపెనీకి దక్కని అనుమతి

కేంద్రం తీరుపై మంత్రి శ్రీధర్ బాబు అసహనం




2లో

ఎక్కువ ధృవీకరణ

పత్రాలకు అనుమతి మంచిదే

విచారణ సందర్భంగా సుప్రీం వ్యాఖ్య



## బీహార్‌లో ఓటర్ల జాబితా సవరణపై విచారణ

**తొలి అక్షరం/న్యూఢిల్లీ: ఆగస్టు 13:** బీహార్‌లో ఓటర్ల జాబితాను సవరించాలనే ఎన్నికల కమిషన్ నిర్ణయాన్ని సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్లపై సుప్రీంకోర్టు బుధవారం మరోసారి విచారించింది. ఈ సందర్భంగా జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మల్య బాగ్చీ ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది. గతంలో ఏడు ధ్రువీకరణ పత్రాలకంటే.. ప్రస్తుతం 11 పత్రాలను అనుమతించడం ఓటర్లకు ప్రయోజనకరంగా మిగతా2లో...

## తెలంగాణ అంతటా రెండ్రోజుల పాటు రెడ్ అలర్ట్

రాష్ట్రంలో ఐదు రోజుల పాటు ఈదురు గాలులు

వాతావరణ కేంద్రం డైరెక్టర్ నాగరత్న



**తొలి అక్షరం/హైదరాబాద్,ఆగస్ట్13:** తెలంగాణ అంతటికీ రెండ్రోజుల పాటు రెడ్ అలర్ట్ జారీ చేసినట్లు- వాతావరణ కేంద్రం డైరెక్టర్ నాగరత్న తెలిపారు. రాష్ట్రంలో ఐదు రోజుల పాటు- గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయి. ఉత్తర తెలంగాణలో 17న వర్ష తీవ్రత అధికంగా ఉండే అవకాశం ఉంది. పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడింది. దీని ప్రభావంతో రాష్ట్రంలో నాలుగు రోజుల పాటు- భారీ వర్షాలు కురుస్తాయని నాగరత్న తెలిపారు. సంగారెడ్డి, వికారాబాద్, మెదక్, మేడ్చల్-మల్కాజ్‌గిరి, యాదాద్రి భువనగిరి, ఖమ్మం, భద్రాద్రి, భూపాలపల్లి, ములుగు జిల్లాలకు రెడ్ కలర్ వార్నింగ్ జారీ చేసినట్లు మిగతా2లో...

## భారత్‌పై ట్రంప్ సుంకాల దాడి..

(మొదటి పేజీ తరువాయి)

భారత్ పై ట్రంప్ రెండు సార్లు 25 శాతం చొప్పును అధనపు సుంకాలను విధించిన సంగతి తెలిసిందే. మేం చెప్పినట్లు వినకపోతే.. ముందు ముందు ఇంకా పెంచుతామని ట్రంప్ హెచ్చరించాడు. ఈ క్రమంలో ప్రధాని మోడీ వచ్చే నెల సెప్టెంబర్ లో న్యూయార్క్‌కు వెళ్లే అవకాశం ఉందని అధికారిక వర్గాలు తెలిపాయి. అక్కడ 80వ ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ సమావేశం సెప్టెంబర్ 9న ప్రారంభమవుతుంది. ఉన్నత స్థాయి జనరల్ డిబేట్ సెప్టెంబర్ 23-29 వరకు కొనసాగుతుంది. ఈ సమావేశాలకు ప్రధాని మోడీ, ట్రంప్ తోపాటు పలువురు ప్రపంచ నేతలు హాజరుకానున్నారు. ఈ సమావేశాల సందర్భంగా ప్రధాని మోడీ, ట్రంప్ భేటీ అయ్యే అవకాశం ఉన్నట్లు అధికార వర్గాలు వెల్లడించాయి. ఈ సమావేశంలో భారత్-అమెరికా మధ్య నెలకొన్న వాణిజ్య సమస్యలపై పరిష్కారం కోసం ట్రంప్ తో మోడీ చర్చించనున్నట్లు తెలుస్తోంది. అలాగే, పలు దేశాల అధిపతులతో ప్రధాని మోడీ ద్వైపాక్షిక చర్చలు జరిపే ఛాన్స్ ఉన్నట్లు సమాచారం.

## భారీ వర్షాలతో నిండుకుండలా సాగర్

(మొదటి పేజీ తరువాయి)

వ్యాప్తంగా గత వారం రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. దీంతో పలు జిల్లాల్లో వాగులు వంకలు పొంగిపొర్లుతున్నాయి. పలు చెరువులు, కుంటలు వరదలతో నిండిపోయాయి. దీంతో దుగువ ప్రాంతాలకు వరద ప్రవాహం ఉధృతంగా కొనసాగుతోంది. ఇక, భారీ వర్షాలతో సాగర్ జలాశయంలోకి పెద్ద ఎత్తు వరద నీరు వచ్చే చేరుతుంది. దీంతో సాగార్ డ్యామ్ నిండుకుండలా మారింది. అధికారులు జలాశయం 26 గేట్లను ఎత్తి నీటిని కిందకు విడుదల చేస్తున్నారు. సాగర్ జలాశయం వద్ద జలకళ సంతరించుకోవడంతో అధిక సంఖ్యలో జనాలు వస్తున్నారు. సాగర్ అందాలను చూసేందుకు వచ్చే సందర్శకులతో డ్యామ్ వద్ద సందడి వాతావరణం నెలకొంది.

## అత్యవసర సేవలకు సిద్ధంగా ఉండాలి

(మొదటి పేజీ తరువాయి)

సిబ్బంది ఈ మూడు రోజులు కచ్చితంగా హాస్పిటల్స్‌లోనే ఉండాలన్నారు. ఇందుకు అనుగుణంగా ఏర్పాట్లు- చేసుకోవాలన్నారు. అందరి సెలవులు రద్దు చేయాలని ఉన్నతాధికారులను మంత్రి ఆదేశించారు. అత్యవసర పరిస్థితుల్లో వచ్చే రోగులకు, గర్భిణులకు తక్షణమే వైద్య సేవలు అందించాలని, ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎస్టిమే-టె-డ్ డెలివరీ డేట్ దగ్గరగా ఉన్న గర్భిణులను హాస్పిటల్స్‌లోని బర్త్ వెయిటింగ్ రూమ్స్‌కు తరలించి సేవలందించాలన్నారు. అంబులెన్స్‌లు, 102 వాహనాలు అన్నీ సిద్ధంగా ఉంచుకోవాలని, ఎక్కడ ఎమర్జెన్సీ ఉన్నా తక్షణమే వెళ్లి పేషెంట్‌ను తరలించేలా డ్రైవర్లు, ఈఎంటీ-లను 24 గంటలు అందుబాటు-లో ఉంచుకోవాలన్నారు. హాస్పిటళ్లలో విద్యుత్ అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని, పవర్ కట్ అయిన మరుక్షణమే జనరేటర్స్ ప్రారంభించి రోగులకు ఇబ్బంది లేకుండా చూసుకోవాలని ఆదేశించారు. ఎలక్ట్రీషియన్లను 24 గంటలు హాస్పిటల్‌లో అందుబాటులో ఉంచుకోవా లన్నారు. భారీ వర్షాల నేపథ్యంలో హాస్పిటల్స్ లోపలికి నీరు చేరకుండా, నిల్వ ఉండకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులంతా ఈ మూడు రోజులు క్షేత్ర స్థాయిలో పర్యటిస్తూ, ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షించి, అవసరమైన చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు.

## రాఖీ పౌర్ణమి సందర్భంగా ఆర్టీసీలో రద్దీ

(మొదటి పేజీ తరువాయి)

2.28 కోట్ల కిలోమీటర్లు ఆర్టీసీ బస్సులు తిరిగాయన్నారు. గత ఏడాదితో పోల్చితే 53 లక్షల కిలో మీటర్లను అదనంగా సంస్థ బస్సులను తిపిందని చెప్పుకొచ్చారు. రాఖీ పౌర్ణమికి మహాలక్ష్మి పథకాన్ని మహిళలు పెద్ద ఎత్తున వినియోగించుకుని ఉచితంగా రాకపోకలు సాగించడంపై రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సైతం హర్షం వ్యక్తం చేశారు. అన్నాచెల్లెల్ల బంధం ఎంత గొప్పదో ఈ రాఖీ గణాంకాలు తెలియజేస్తున్నాయన్నారు. సంస్థ సామర్థ్యాన్ని అంతా ఉపయోగిం చుకుని రాఖీ పండుగకు రికార్డుస్థాయిలో ప్రయాణికులను గమ్యస్థానాలకు చేరవేసిన ఆర్టీసీ అధికారులు, సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. రాఖీ పండుగను త్యాగం చేసి, భారీ వర్షాల్లోనూ నిబద్ధత, అంకితభావం, క్రమశిక్షణతో పనిచేశారంటూ ప్రశంసించారు. రద్దీలోనూ మహాలక్ష్మి-మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్య పథకాన్ని విజయవంతంగా అమలు చేశారన్నారు. ముందస్తు ప్రణాళికతో పాటు- సిబ్బంది నిబద్ధతతో పనిచేయడం వల్లే రాఖీ పండుగకు లక్షలాది మంది ప్రయాణికులను క్షేమంగా సిబ్బంది గమ్యస్థానాలకు చేర్చారని టీ-జీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనర్ తెలిపారు. ఈ రాఖీ పండుగ ఆపరేషన్స్ సంస్థలో సరికొత్త రికార్డులను నమోదు చేసిందని, ఈ నెల 11న ఒక్క రోజులో అత్యధికంగా 68.45 లక్షల మంది ప్రయాణించారని చెప్పారు. ప్రజారవాణా వ్యవస్థపై ప్రజల ఆదరాభిమానాలు ఎంతలా ఉన్నాయో చెప్పేందుకు ఈ రికార్డులే నిదర్శనమని చెప్పారు. ఆర్టీసీకి సహకరిస్తూ.. ప్రజా రవాణా వ్యవస్తను ఆదరిస్తోన్న, ప్రోత్సహిస్తోన్న ప్రయాణికులందరికీ సజ్జనార్ కృతజ్ఞతలు తెలిపారు.

## రెండేళ్లయినా ఆరు గ్యారెంటీలేవీ

(మొదటి పేజీ తరువాయి)

వచ్చి దాదాపు 2 సంవత్సరాలు అయినా ఎన్నికల వేళ ఇచ్చిన హామీలను ఇంకా నెరవేర్చలేదంటూ మండిపడ్డారు. ఇచ్చిన హామీలు అమలు చేశామని తెలంగాణలోని ఏ గ్రామానికైనా వెళ్లి చెప్పగలరా? అంటూ డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్కను కేటిఆర్ తన ఎక్స్ ఖాతా వేదికగా సూటిగా ప్రశ్నించారు. ఇప్పటికే అబద్దాలు చెప్పిన మీ నాయకులను ప్రజలు వెంబడిస్తున్నరని ఆగ్రహం వ్యక్తం చేశారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో పాటు- క్యాబినెట్ మంత్రులంతా తెలంగాణలో ఎక్కడికైనా వెళ్లి.. తమ ప్రభుత్వం ఆరు హామీలు నెరవేర్చామని చెప్పాలని ఆయన సూచించారు. మీ అబద్ధాలు, తప్పుడు ప్రచారాలపై ప్రజలు మిమ్మల్ని తరిమికొట్టక పోతే.. నేను రాజకీయాలను విడిచి పెడతానంటూ డిప్యూటీ- సీఎం మల్లు భట్టి విక్రమార్కకు బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీ-ఆర్ సవాల్ విసిరారు.

## తెలంగాణ అంతటా రెండ్రోజుల పాటు రెడ్ అలర్ట్

(మొదటి పేజీ తరువాయి)

తెలిపారు. హైదరాబాద్, హనుమకొండ, ఆదిలాబాద్, జనగామ, కామారెడ్డి, కుమురం భీం, ఆసిఫాబాద్, మహబూబాబాద్, మంచిర్యాల, నల్గొండ, రంగారెడ్డి, సిద్దిపేట, వరంగల్ జిల్లాలకు ఆరెంజ్ కలర్ వార్నింగ్ జారీ చేసినట్లు- చెప్పారు. హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొన్నారు. రాష్ట్రమంతటా రేపు కూడా వర్షాలు కొనసాగే అవకాశం ఉందని నాగరత్న వివరించారు. నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, పెద్దపల్లి, కరీంనగర్ జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ చేశాం. రేపు మెదక్, సంగారెడ్డి, వికారాబాద్ జిల్లాల్లో అత్యంత భారీ వర్షం కురిసే అవకాశం ఉంది. ఉత్తర తెలంగాణ జిల్లాల్లో వర్ష తీవ్రత ఎక్కువగా ఉంటుంది. ఇవాళ జీహెచ్ఎంసీ పరిధిలో రెడ్ అలర్ట్.. రేపు ఆరెంజ్ అలర్ట్ జారీ చేశామని అన్నారు.

## సుప్రీంకోర్టు సంచలన తీర్పు

(మొదటి పేజీ తరువాయి)

సెప్టెంబర్ 17వ తేదీకి వాయిదా వేసింది. తెలంగాణ జనసమితి అధ్యక్షుడు కోదండరామ్, అమీర్ అలీఖాన్ నియామకాలపై సర్వోన్నత న్యాయస్థానం స్టే విధించింది. వారి నియామకాలను నిలిపివేస్తూ తీర్పు ఇచ్చింది. తదుపరి ఉత్తర్వులకు అనుగుణంగా ఎంపిక ఉండాలని పేర్కొంటూ గతంలో ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులను ధర్మాసనం సవరించింది. మధ్యంతర ఉత్తర్వుల తర్వాత ప్రమాణస్వీకారం చేయడం తప్పు అని సుప్రీంకోర్టు పేర్కొంది. రేవంత్ రెడ్డి ప్రభుత్వం వచ్చాక గవర్నర్ కోటాలో కోదండరామ్, ఆమీర్ అలీఖాన్ నియామకమైన విషయం తెలిసిందే. ఇద్దరిని రేవంత్‌రెడ్డి ప్రభుత్వం గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీలుగా నామినేట్ చేసింది. అయితే, దీన్ని సవాల్ చేస్తూ బీఆర్ఎస్ అప్పటి ఎమ్మెల్సీ అభ్యర్థులు దాసోజు శ్రావణ్, సత్యనారాయణ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఈ మేరకు ఆయా పిటిషన్లపై విచారించిన సుప్రీంకోర్టు.. ఎమ్మెల్సీలుగా కోదండ రామ్, ఆలీఖాన్ ప్రమాణ స్వీకారాన్ని తప్పుపట్టింది. గతంలో ఇద్దరు ఎమ్మెల్సీల ఎన్నికపై సుప్రీంకోర్టు స్టే విధించిన విషయం తెలిసిందే. తదుపరి ఉత్తర్వులకు అనుగుణంగా ఎంపిక ఉండాలని మధ్యంతర ఉత్తర్వులు వెలువరించింది. గతంలో ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులను ధర్మాసనం సవరించింది. మధ్యంతర ఉత్తర్వుల తర్వాత ప్రమాణస్వీకారం చేయడం తప్పని సుప్రీంకోర్టు పేర్కొంది. ఉత్తర్వులు జారీ చేస్తామని జస్టిస్ విక్రమ్‌నాథ్, జస్టిస్ సందీప్ మెహత ధర్మాసనం స్పష్టం చేసింది. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు ముందు కేసీఆర్ ప్రభుత్వం ఎమ్మెల్సీలుగా దాసోజు శ్రావణ్, సత్యనారాయణను ఎమ్మెల్సీలుగా నామినేట్ చేసింది. వీరిద్దరిని అభ్యర్థిత్వాలను అప్పటి గవర్నర్ తమిళసై తిరస్కరించారు. గవర్నర్ అభ్యర్థిత్వాలను తిరస్కరించడంతో శ్రావణ్, సత్యనారాయణ ఇద్దరూ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఎన్నికల అనంతరం 2024 జనవరి 13న ప్రొఫెసర్ కోదండ రామ్, అలీఖాన్ పేర్లను రేవంత్‌రెడ్డి సర్కారు ప్రతిపాదించింది. గవర్నర్ వీరిద్దరి అభ్యర్థిత్వాలను ఆమోదించారు. గవర్నర్ నిర్ణయంపై హైకోర్టును ఆశ్రయించారు. కోదండ రామ్, అలీఖాన్ నియామకాలను హైకోర్టు రద్దు చేసింది. ఆ తర్వాత మరోసారి రేవంత్ సర్కారు మళ్లీ అవే పేర్లను గవర్నర్‌కు సిఫారసు చేసింది. గవర్నర్ ఆమోదంతో ఇద్దరు ఎమ్మెల్సీలుగా నియామకమయ్యారు. గవర్నర్ నిర్ణయంపై ఆగస్టు 4న దాసోజు శ్రవణ్, సత్యనారాయణ ఇద్దరు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. గవర్నర్ కార్యాలయం సైతం సుప్రీంకోర్టులో పిటిషన్ వేసింది. విచారణ జరిపిన సర్వోన్నత న్యాయస్థానం కోదండ రామ్, ఆలీఖాన్ ప్రమాణస్వీకారాన్ని తప్పుపట్టింది. అయితే ఈ విషయంపై తాజాగా ఎమ్మెల్సీ ఆమీర్ అలీఖాన్ స్పందించారు. సుప్రీం కోర్టు ఈ విధమైన తీర్పు ఇస్తుందని అనుకోలేదని అసహనం వ్యక్తం చేశారు. కోర్టు ఆర్డర్ చదివిన తర్వాత అన్ని మాట్లాడుతానని పేర్కొన్నారు. లాయర్ కాల్ చేసి సుప్రీం కోర్టులో జరిగిన విషయాలు చెప్పారని వివరించారు. తాను మొన్నటి వరకు జర్నలిస్టును అని ఎలాంటి రాజకీయం బ్యాక్ గ్రౌండ్ లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తనతో ఇంకా ప్రభుత్వ పెద్దలు మాట్లాడలేదని అలీఖాన్ స్పష్టం చేశారు.

## బీహార్‌లో ఓటర్ల జాబితా సవరణపై విచారణ

(మొదటి పేజీ తరువాయి)

ఉంటుందని ధర్మాసనం పేర్కొంది. ఆధార్ మినహా అనేక ఇతర డాక్యుమెంట్లను పరిగణలోకి తీసుకోవడాన్ని ధర్మాసనం గుర్తు చేసింది. గతంలో బిహార్‌లో నిర్వహించిన రివిజన్‌లో ఏడు ధ్రువీకరపత్రాలను అనుమతించారని.. ప్రత్యేక సవరణలో 11 డాక్యుమెంట్లను ఈసీ అనుమతి ఇస్తుందని.. దీన్ని పరిశీలిస్తే ఓటర్లకు అనుకూలంగానే కనిపిస్తుందని ధర్మాసనం తెలిపింది. ఆధార్ అనుమతించడం లేదనే పిటిషనర్ల వాదనను అర్థం చేసుకున్న ప్పటికీ అనేక పత్రాలను పరిగణలోకి తీసుకుంటున్నట్లుగా ధర్మాసనం గుర్తు చేసింది. అయితే, ఈ వాదనలతో పిటిషనర్ తరఫు న్యాయవాది అభిషేక్ సింఘ్వీ విభేదించారు. ధ్రువపత్రాల సంఖ్య ఎక్కువగా ఉన్నా.. అందరికీ అందుబాటులో లేవని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన పాస్‌పోర్టులను ఉదహరించారు. బిహార్‌లో కేవలం ఒకటి నుంచి రెండుశాతం మంది వద్దే పాస్ పోస్టులు ఉన్నాయన్నారు. దీనికి స్పందించిన ధర్మాసనం 36లక్షల మందికి పాస్‌పోర్టులు ఉన్నాయని.. ఇది మంచి సంఖ్యగానే కనిపిస్తోందని చెప్పింది. ఆయా ప్రభుత్వ విభాగాల నుంచి ఫీడ్‌బ్యాక్ తీసుకున్న తర్వాతే ధ్రువపత్రాల జాబితా రూపొందిస్తారని జస్టిస్ జోయ్‌మల్య బాగ్చీ తెలిపారు. ఇదిలా ఉండగా.. ఈ అంశంపై మంగళవారం సైతం సుప్రీంకోర్టులో విచారణ జరిగిన విషయం తెలిసిందే. పౌరులను చేర్చడం, కానివారిని ఓటరు జాబితా నుంచి మినహాయించడం ఎన్నికల కమిషన్ అధికార పరిధిలోనిదని ధర్మాసనం పేర్కొంది. సర్‌లో ఆధార్, ఓటర్ కార్డును పౌరసత్వానికి రుజువుగా పరిగణించలేమన్న ఈసీ వాదనలను సమర్థించింది. పార్లమెంట్ లోపల, వెలుపల 'సర్' అంశంపై వివాదం పెరుగుతున్న నేపథ్యంలో.. ఈసీ చేపట్టిన ఈ కార్యక్రమంపై విశ్వాసం కోల్పోవడమే సమస్య అని.. అంతకు మించి ఏమీ లేదని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది.

## సావర్కర్, గాడ్సే భావజాలం వారితో ప్రమాదం



**- తనకు రక్షణ కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే: రాహుల్ గాంధీ**

**తొలి అక్షరం/న్యూఢిల్లీ: ఆగస్టు 13:** వీరసావర్కర్ ను ఉద్దేశిస్తూ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారంటూ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీపై పరువునష్టం కేసు నమోదైన విషయం తెలిసిందే. అయితే.. సావర్కర్, గాడ్సే భావజాలాన్ని అనుసరిస్తున్న వారి నుంచి తనకు ముప్పు పొంచి ఉండొచ్చని రాహుల్ పుణె కోర్టుకు తెలిపారు. ఈ నేపథ్యంలో తనకు అవసరమైన భద్రత అందించడం కేంద్రం బాధ్యత అని పేర్కొన్నారు. 2023లో లండన్ పర్యటన సమయంలో సావర్కర్‌ను ఉద్దేశిస్తూ రాహుల్ గాంధీ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. ఈ క్రమంలో సావర్కర్ మునిమనవడు సాత్యకి సావర్కర్ ఆయనపై పరువునష్టం దావా దాఖలు చేశారు. ఈ కేసుకు సంబంధించి ప్రాథమిక ఆధారాలు ఉన్నట్లు- పోలీసులు గతంలో తేల్చారు. దీనిపై పుణెలోని ప్రజాప్రతినిధుల కోర్టులో విచారణ ఇంకా ప్రారంభం కావాల్సి ఉంది. ఈ క్రమంలోనే రాహుల్ గాంధీ తరఫు న్యాయవాది కోర్టుకు తాజాగా ఓ వినతిపత్రం సమర్పించారు. తనకు నాథూరాం గాడ్సే, సావర్కర్ కుటుంబాలతో సంబంధం ఉందని సాత్యకి గతంలో వెల్లడించారు. ఈ నేపథ్యంలో ఆయన గత చరిత్రను దృష్టిలో పెట్టుకుని, ప్రస్తుత రాజకీయ వాతావరణాన్ని పరిగణనలోకి తీసుకుంటే.. సావర్కర్, గాడ్సే భావజాలానికి మద్దతు ఇచ్చే వ్యక్తుల నుంచి రాహుల్ గాంధీకి ముప్పు పొంచి ఉండే అవకాశాలను కొట్టిపారేయలేం. ఇటు-వంటి పరిస్థితుల్లో ఆయనకు రక్షణ కల్పించడం రాజ్యాంగబద్ధమైన బాధ్యతని అందులో పేర్కొన్నారు. విచారణను ఆలస్యం చేయాలనే ఉద్దేశంతోనే రాహుల్ గాంధీ ఈ అప్లికేషన్‌ను దాఖలు చేశారని సాత్యకి సావర్కర్ ఆరోపించారు. అందులో పేర్కొన్న వాస్తవాలకు, ప్రస్తుత కేసుతో ఎటు-వంటి సంబంధం లేదని మీడియాతో అన్నారు. ఇదిలా ఉండగా.. ఈ కేసులో రాహుల్ గాంధీకి కోర్టు ఇప్పటికే బెయిల్ మంజూరు చేసింది.

## తెలంగాణ పట్ల కేంద్రం వివక్ష



**అధునాతన ప్యాకేజీ కంపెనీకి దక్కని అనుమతి**

**కేంద్రం తీరుపై మంత్రి శ్రీధర్ బాబు అసహనం**

**తొలి అక్షరం/హైదరాబాద్,ఆగస్ట్13:** తెలంగాణకు వచ్చే కంపెనీలకు అనుమతి ఇచ్చే విషయంలో కేంద్రం వివక్ష చూపుతోందని మంత్రి శ్రీధర్ బాబు విమర్శించారు. బుధవారం మంత్రి మాట్లాడుతూ.. ఏపీకి కొత్త ప్రాజెక్టులు కేటాయించి, తెలంగాణను మాత్రం పక్కన పెడుతోందన్నారు. ప్రపంచస్థాయి అధునాతన ప్యాకేజింగ్ కంపెనీ ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసిందని, ఇందుకోసం మహేశ్వరంలో 10 ఎకరాల విలువైన భూమిని కేటాయించడంతో పాటు-, రాయితీలు ఇచ్చేందుకు ఆమోదిస్తూ అన్ని అనుమతులను రికార్డు స్థాయిలో పూర్తి చేశామన్నారు. అయినా కానీ, కేంద్ర క్యాబినెట్ పరిశ్రమ ఏర్పాటుకు అనుమతి ఇవ్వడం లేదన్నారు. ఏపీలో మాత్రం ఇలాంటి ప్రాజెక్టుకే కేంద్రం ఆమోదం తెలిపిందన్నారు. అయితే అక్కడ ఇప్పటివరకు ఎలాంటి భూకేటాయింపులు జరగలేదని, ప్రతిపాదనలు కాగితాలకే పరిమితమైనా వారికి అనుమతులు ఎలా ఇచ్చారంటూ ప్రశ్నించారు. కేంద్రం ఇలాంటి చర్యల వల్ల అంతర్జాతీయ పెట్టు-బడిదారులకు ఏం సందేశం ఇవ్వాలనుకుంటుందని ఆగ్రహం వ్యక్తంచేశారు. ఇలాంటి రాజకీయ నిర్ణయాలు తెలంగాణ అభివృద్ధికి తీవ్ర ఆటంకం కలిగిస్తున్నాయని, కేంద్ర వ్యవహారశైలిని రాష్ట్ర ప్రభుత్వం తూర్పారబడుతుందన్నారు.

## నెక్లెస్ రోడ్డులో నేడు హర్ ఘర్ తిరంగా యాత్ర

**తొలి అక్షరం/హైదరాబాద్,ఆగస్ట్13:** దేశ ప్రజల్లో జాతీయ భావాన్ని మరింత పెంచేందుకు బిజెపి చేపట్టిన 'హర్ ఘర్ తిరంగా' కార్యక్రమంలో భాగంగా గురువారం నెక్లెస్ రోడ్డు నుంచి అంబేద్కర్ విగ్రహం వరకూ భారీ ర్యాలీ నిర్వహించనున్నట్లు- ఆ పార్టీ ఉపాధ్యక్షుడు గంగిడి మనోహర్ రెడ్డి తెలిపారు. 79వ స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకుని మూడు రోజులుగా దేశ వ్యాప్తంగా హర్ ఘర్ తిరంగా కార్యక్రమాలు జరుగుతున్నాయని మనోహర్ రెడ్డి బుధవారం విలేఖరుల సమావేశంలో చెప్పారు. ఇదిలాఉండగా గురువారం ఉదయం 10.30 గంటలకు నెక్లెస్ రోడ్డు నుంచి ప్రారంభమయ్యే తిరంగా ర్యాలీలో పార్టీ అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు ఇతర ముఖ్య నాయకులూ పాల్గొంటారని ఆయన తెలిపారు. ఈ ర్యాలీలో విద్యార్థులూ పెద్ద సంఖ్యలో పాల్గొనాలని ఆయన కోరారు. రాష్ట్ర వ్యాప్తంగా 4-0 లక్షల ఇండ్లపై త్రివర్ణ పతాకాలు ఎగుర వేసేందుకు ఏర్పాట్లు- చేశామని ఆయన చెప్పారు. కుల, మతాలకు, రాజకీయాలకు అతీతంగా నాయకులు, కార్యకర్తలు, ప్రజలూ ఇందులో పాల్గొనాలని ఆయన కోరారు. ఇప్పటికే రెండు రోజులుగా తిరంగా ర్యాలీలు జరుగుతున్నాయని ఇందులో తమ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొంటు-న్నారని ఆయన తెలిపారు. ప్రజలంతా ఐక్యంగా నిలబడి దేశ భక్తిని చాటాలని మనోహర్ రెడ్డి కోరారు. ప్రధాని మోడి పిలుపుతో ప్రజల మధ్య జాతీయ ఐక్యతను చాటే ఘనత దక్కిందన్నారు.



# జిల్లా వ్యాప్తంగా భారీ వర్ష సూచన ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండగలరు

**● తహసీల్దార్ సునీల్ కుమార్ రెడ్డి**



**తొలి అక్షరం/దంతాలపల్లి ఆగస్ట్ 13:** మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున దంతాలపల్లి మండలం అన్ని గ్రామాలలో ప్రజలు జాగ్రత్తగా ఉండాలని,అవసరమైతే తప్ప ఇండ్లలో నుంచి బయటకు రావద్దని, రైతులు తడిసిన మోటర్లు ముట్టుకోవద్దని, పాడుబడ్డ ఇండ్లలో ఉండేవారు జాగ్రత్తగా ఉండాలని, తహసీల్దార్ సునీల్ కుమార్ రెడ్డి తెలియచేసారు. అధికారులు కూడా ఎప్పటికప్పుడు పర్యవేక్షణలో ఉండాలని,గ్రామాలలో అందుబాటులో ఉండాలని అయన కోరారు.పాత్రికేయులు కూడా మీ మీ పత్రిక, ఛానల్లా ద్వారా ప్రజలకు అవగాహన కల్పించాలని ఆయన కోరారు.

# ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య చిత్ర పటానికి పాలాభిషేకం





**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో,13:** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం యాదగిరిపల్లి గ్రామంలో గత పది సంవత్సరాల నుంచి రోడ్డు వేయని పరిస్థితి ఉండే ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యని అడిగిన వెంటనే నెలలోపు రోడ్డు వేయించడం జరిగింది. రోడ్డు వేయించిన సందర్భంగా బుధవారం రోజున పెద్ద ఎత్తున ఐలయ్య చిత్ర పటానికి పాలాభిషేకం చేసిన యాదగిరిపెల్లి గ్రామస్తులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీర్ల ఐలయ్య ప్రజాప్రతినిధి కాగానే అధికార దర్పం ప్రదర్శిస్తారు కానీ మా ఎమ్మెల్యే ఎలక్షన్ల ముందు అన్నట్లుగానే ప్రజాసేవకుడిగా ప్రజల అవసరాలను తెలుసుకోని తీరుస్తున్న గొప్ప ప్రజాసేవకుడు మా ఆలేరు నియోజకవర్గ బిడ్డ బీర్ల ఐలయ్య అని అన్నారు.

# ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకుడిని పరామర్శించిన బిజెపి జిల్లా అధ్యక్షులు


**● మంద శంకర్ మాదిగను పరామర్శించి యోగక్షేమాలు ఆడిగీన జిల్లా బిజెపి అధ్యక్షులు అశోక్ గౌడ్**



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, ఆగస్టు 13:** ఇటీవల అనారోగ్యానికి గురైన ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు మంద శంకర్ మాదిగని పరామర్శించి యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్న బిజెపి జిల్లా అధ్యక్షులు అశోక్ గౌడ్ . వారితోపాటు జిల్లా కార్యదర్శి అచ్చయ్య, పట్టణ అధ్యక్షులు కర్రే ప్రవీణ్, మాజీ అధ్యక్షులు గుంటుపల్లి సత్యం, జిల్లా కౌన్సిల్ నెంబర్ ఆకలి చంద్రమౌళి, తదితరులు పాల్గొన్నారు.

# రాబోవు రెండు రోజులు భారీ నుంచి అతి భారీ వర్షాలు ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**ఆత్మకూర్ (ఎం) మండల ప్రజలకు తహశీల్దార్ వి లావణ్య విజ్ఞప్తి**



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, ఆగస్టు 13:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం)మండలం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మరియు జిల్లా కలెక్టర్ ఆదేశముల ప్రకారం రాబోవు రెండు రోజులు భారీ నుంచి అతి భారీ వర్షములు ఉన్నందున ప్రజలెవరూ అత్యవసరం అయితే తప్ప బయటకు రాకూడదని తెలియజేస్తున్నామని తహశీల్దార్ వి లావణ్య అన్నారు.అలాగే విద్యుత్ స్తంభముల వద్ద కానీ, చెట్ల కింద కానీ, నాలాలు ప్రవహించే ప్రదేశములో కానీ నిలబడకూడదని, అత్యవసరం అయినచో తగు జాగ్రత్తలు పాటిస్తూ బయటకు రావాలని, పాడు బడిన, శిథిలావస్తలో కలిగిన ఇండ్లలో నివసించకుండా ఈ రెండు రోజులు వేరే ఏదేని సుస్థిర ప్రదేశములో నివసించవాల్సిందిగా తెలియజేస్తూ పట్టణ ప్రజలకు ఏదేని సమస్యలు ఎదురనట్లతే వెంటనే ఈ చరవాణి నెంబర్లకు: 9866210300, 9133425868 కాల్ చేసి సంప్రదించవలసిందిగా కోరుచున్నామని తహశీల్దార్ వి లావణ్య పత్రికలకు విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు.

# బిజెపి ఆధ్వర్యంలో హర్ ఘర్ త్రిరంగా

**స్వాతంత్ర్య సమరయోధుల విగ్రహాల శుద్ధీకరణ**



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, ఆగస్టు 13:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో పార్టీ ఇచ్చిన పిలుపుమేరకు హర్ ఘర్ త్రి రంగా సందర్భంగా స్వాతంత్ర్య సమరయోధుల విగ్రహాల శుద్ధీకరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గజరాజు కాశీనాథ్, హర్ ఘర్ త్రి రంగ మండల కన్వీనర్ మజ్జిగ నరేష్, జిల్లా కిసాన్ మోర్చా కార్యదర్శి బండారు సత్యనారాయణ, బీజేవైఎం నాయకులు లోడి మహేష్, బండారు సాయి, బొజ్జ పవన్,తదితరులు పాల్గొన్నారు.

# పలు వివాహ వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, ఆగస్టు 13:** యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మలరామారం మండలం, బోయినపల్లి(చందు తండ) గ్రామ మాజీ ఉప సర్పంచ్ వంకుడోత్ రాములు నాయక్ కుమారుడి వివాహ వేడుకలో మరియు రాజపేట మండలం రేణిగుంట గ్రామ మాజీ సర్పంచ్ బుగ్గ భాగ్యమ్మ-నరసింహ రెడ్డి మనుమరాలి వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ప్రభుత్వ విప్, ఆలేరు మాజీ శాసనసభ్యులు గొంగిడి సునీత మహేందర్ రెడ్డి మరియు మండల అధ్యక్షులు వెంకటేష్ గౌడ్, పిఎసిఎస్ చైర్మన్ బాలనరసింహ, మాజీ ఎంపిపి సుధీర్ రెడ్డి, మాజీ ఎంపిటిసి వెంకటేష్, మాజీ సర్పంచ్ గోరంకుల మల్లేష్, జూపల్లి భరత్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి 10వేల ఆర్థిక సహాయం అందచేత

**అందించిన కేహెచ్ఆర్ ఫౌండేషన్ అధినేత కొప్పుల హరిదీప్ రెడ్డి**



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, ఆగస్టు 13:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)పారుపల్లి గ్రామానికి చెందిన ఈదులకంటి సత్తయ్య అనారోగ్య కారణాలతో మరణించినారు. వారి కుటుంబాన్ని కె హెచ్ ఆర్ ఫౌండేషన్ అధినేత,బి.ఆర్.ఎస్ రాష్ట్ర నాయకులు కొప్పుల హరిదీప్ రెడ్డి పరామర్శించి ఈదులకంటి సత్తయ్య కుటుంబానికి రూ.10,000/- రూపాయల ఆర్థిక సహాయం అందించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో పారుపల్లి గ్రామ తాజామాజీ సర్పంచ్ లగ్గాని రమేష్, తాజామాజీ ఎంపిటిసి సత్యనారాయణ,పారుపల్లి గ్రామస్తులు కదిరం ఆంజనేయులు,బట్టమేకల లింగయ్య,కోసని రాములు, రేగోటి నరసింహ, తదితరులు పాల్గొన్నారు.

# ఆలేరు ప్రభుత్వ డిగ్రీ జూనియర్ కాలేజీల్లో నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం







**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, ఆగస్టు 13:** నషా ముక్త్ భారత్ అభియాన్‌లో భాగంగా మాదకద్రవ్యాలు( నియంత్రణ కార్యక్రమంలో భాగంగా యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎక్సైజ్ అధికారి విష్ణుమూర్తి ఆదేశాల మేరకు బుధవారం రోజు ఆలేరు మున్సిపాలిటీ పరిధిలోని గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ మరియు గవర్నమెంట్ జూనియర్ కాలేజీ లో మాదక ద్రవ్యాల నిషేధ ప్రతిజ్ఞ చేయడం జరిగింది అని ఆలేరు ఎక్సైజ్ సీఐ దీపిక తెలిపారు. ఆలేరు మున్సిపల్ కమిషనర్ , ఎక్సైజ్ ఎస్సై, ప్రభుత్వ డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్, ప్రభుత్వ జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్, యాంటీ డ్రగ్స్ కమిటీ కన్వీనర్,కాలేజీ లెక్చరర్స్ , సిబ్బంది మరియు ఎక్సైజ్ డిపార్ట్మెంట్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఆలేరు పద్మశాలి మండల కమిటీ సమావేశం

**పద్మశాలి చేనేత కళాకారుల అభివృద్ధి**

**2025 ఆగస్టు15న స్వాతంత్ర దినోత్సవం వేడుకల నిర్వహణపైన చర్చ**

**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, ఆగస్టు 13:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపాలిటీలో బుధవారం రోజు ఆలేరు మండల పద్మశాలి సంఘం అధ్యక్షులు సామల సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి అంకం రాజుల ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా గౌరవ అధ్యక్షులు రచ్చ రాంనర్సయ్య, ఆలేరు మండల పద్మశాలి అధ్యక్షులు సత్యనారాయణ మాట్లాడుతూ చేనేత భరోసా, చేనేత కళాకారులకు త్రిప్ట పథకం, చేనేత భీమ ఋణ మాఫీ, విషయంలో ప్రతి ఒక్క చేనేత కళాకారునికి ప్రభుత్వ పథకాలు లబ్ధి పొందేలా కృషి చేయాలి మరియు మూడు నెలలకు ఒకసారి మండల కమిటీ సమావేశాలు జరుపుకుంటూ చేనేత వ్యవస్థపై జీవనం కొనసాగిస్తున్న చేనేత కళాకారుల అభివృద్ధి కోసం వెన్నుదన్నుగా ఉంటూ చేనేత కలను కాపాడుకోవడంలో మనమందరం పాటుపడుతూ ముందుకు తీసుకుపోవాలని రాజకీయంగా ఎదగాలని పిలుపునిచ్చారు. పద్మశాలి ఆలేరు మండల కమిటీ సభ్యులందరు, ఆగస్టు 15 రోజున BMPS(బజాజ్ షోరూం ప్రక్కన) జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఉంటుంది. సమయం ఉదయం 9 గంటలకు ప్రతి ఒక్కరు తప్పకుండా ఈ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు అందరూ సకాలంలో హాజరై కార్యక్రమాన్నీ విజయవంతం చేయాలని కోరుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో టంగుటూరు గ్రామ పద్మశాలి అధ్యక్షులు ఎలగందుల లక్ష్మీనారాయణ, నోముల వాసు దేవ్, కొలనుపాక గ్రామ పద్మశాలి అధ్యకులు,మాజీ సర్పంచ్ ఎలగందుల వెంకటేశ్వర్లు, మాజీ వార్డ్ మెంబర్ ఎలగందుల రామ ఋషి, మాజీ వార్డ్ మెంబర్ చింతకింది నరసింహులు, గుండు బిక్షపతి,అందేరాములు, రచ్చ ఆంజనేయులు, అంకం మల్లేశం, ఎలగందుల సిద్ధులు,ఎలగందుల చక్రపాణి, దాసి లక్ష్మీనారాయణ, సీత బిక్షపతి, తదితరులు పాల్గొన్నారు.



# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందచేత



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, ఆగస్టు 13:** తెలంగాణ రాష్ట్ర సమాచార కమిషనర్ బోరెడ్డి అయోధ్య రెడ్డి సహకారంతో తుర్కపల్లి మండల కేంద్రానికి చెందిన బోయిని సత్తయ్యకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేయడం జరిగింది. తుర్కపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి కోట సురేష్, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, బండారి శ్రీను,రమేష్ నాయక్, కొట్ట శ్రవణ్, వలపు కనకయ్య, కొక్కొండ పోచయ్య, గుండబోయిన కరుణాకర్, తదితరులు ఉన్నారు.

# తాగుట్ల ఫస్ట్

**- మద్యం వినియోగంలో తెలంగాణ టాప్**



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, ఆగస్టు 13:** తెలంగాణ రాష్ట్రం మద్యం వినియోగంలో దేశంలోనే రాష్ట్రం టాప్లో నిలిచింది. గ్రామీణ ప్రాంతాల్లో ఒక వ్యక్తి సగటున ఏడాదికి విదేశీ మద్యం, బీరు కోసం రూ.3,061 ఖర్చు చేస్తున్నట్లు ఎన్ఐపీఎఫ్పీ స్టడీలో తేలింది. జాతీయ సగటు రూ.486 ఉండటం గమనార్హం. అలాగే రాష్ట్రంలోని అర్బన్ ప్రాంతాల్లో సిగరెట్ల కోసం యావరేజ్ గా ఏడాదికి రూ.624 ఖర్చు చేస్తున్నారు. మరోవైపు వార్షిక వ్యక్తిగత వినియోగ ఖర్చులో సిక్కిం (రూ.1,45,261) అగ్రస్థానంలో ఉంది.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, ఆగస్టు 13:** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మున్సిపాలిటీలోని రాగిరి నాయకులు మల్లయ్య యాదవ్ కుమారుడు బాలనర్సింహ వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన భువనగిరి నియోజకవర్గం తాజామాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి. వీరివెంటా భువనగిరి మాజీ మున్సిపాలిటీ చైర్మన్ ఎనబోయిన ఆంజనేయులు,పట్టణ అధ్యక్షులు ఏవి కిరణ్ కుమార్, మండల అధ్యక్షులు జనగాం పాండు, మండల ప్రధాన కార్యదర్శి ఓం ప్రకాష్‌లుపెళ్ళికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.

# ఇందిరమ్మ నమూనా ఇల్లు గృహప్రవేశం చేసిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య

**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, ఆగస్టు 13:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం యాదగిరిగుట్ట పట్టణంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నిర్మించిన ఇందిరమ్మ నమూనా ఇల్లును తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య గృహప్రవేశం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో ఆలేరు నియోజకవర్గన్నీ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో మొదటి స్థానంలో నిలిపేందుకు కృషి చేస్తామని తెలిపారు. అనంతరం మాధకద్రవ్యాలు, డ్రగ్స్ నిర్మూలనపై ప్రతిజ్ఞ చేశారు. మాధకద్రవ్యాల వల్ల యువత చెడు దారులు పడుతున్నారని మాధకద్రవ్యాలను పూర్తిగా నిర్మూలించేందకు ప్రతి ఒక్కరు బాధ్యతగా ఉండలన్నారు.



## నోర్రిక్ మెన్స్ వేర్ షాప్‌ను ప్రారంభించిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య





**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, ఆగస్టు 13:** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణంలో నోర్రిక్ మెన్స్ వేర్ షాప్ ను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా షాప్ యజమానులు భరత్, సాయిరాం, మహేష్ శుభాకాంక్షలు తెలిపారు. షాప్ ప్రారంభోత్సవానికి విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్యకి షాప్ యజమానులు ఘనంగా స్వాగతం పలికి సన్మానించారు.

## కంది శశిధర్ రెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నూతన ఎస్సై డి అశోక్ కు ఘన సన్మానం



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో,ఆగస్టు 13:** యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూర్ మండలం నాంచారిపేట గ్రామ వాస్తవ్యులు కంది శశిధర్ రెడ్డి ఫౌండేషన్ చైర్ పర్సన్ ,తెలంగాణ జర్నలిస్టు యూనియన్ జిల్లా మహిళా విభాగం ప్రధాన కార్యదర్శి కంది చంద్రకళ వెంకట్ రాంరెడ్డి ఆధ్వర్యంలో మోటకొండూరు మండల నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన డి అశోక్‌ను కలిసి శాలువాతో సన్మానించి శశిధర్ రెడ్డి ఫౌండేషన్ మెమెంటో అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఫౌండేషన్ వ్యవస్థాపకులు కంది వెంకట్ రాంరెడ్డి, చాడ శశిధర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## డప్పులు పంపిణీ చేసిన మాజీ సర్పంచ్ కె శ్రీవాణి రవీందర్ రెడ్డి...



**తొలి అక్షరం/కేసముద్రం ఆగస్టు 13:** మహబూబాద్ జిల్లా కేసముద్రం మండలం ధన్నసరి గ్రామ పంచాయితీ పరిధిలో ఉన్న కళాకారుల సభ్యులకు కీ శే . కొండ్రెడ్డి శ్రీనివాస్ రెడ్డి గారి జ్ఞాపకార్థం తో డప్పులు పంపిణీ చేసిన స్థానిక మాజీ సర్పంచ్ , సింగిల్ విండో డైరెక్టర్ కొండ్రెడ్డి శ్రీవాణి రవీందర్ దంపతులు. బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు యాకుబ్ రెడ్డి , ఎడ్ల రవీందర్ రెడ్డి , కొండ శ్రీను, యూత్ నాయకులు శ్రీకొండ శ్రీకాంత్ , ప్రశాంత్ రెడ్డి సోమా రాజేష్, పాల్గొన్నారు

## జన్మదిన వేడుకల్లో పాల్గొన్న గొంగిడి దంపతులు

**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, ఆగస్టు 13:** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరిలో గుండాల మండలం అంబాల మాజీ ఎంపిటిసి మహేష్ గౌడ్ సోదరుడి కుమారుడి జన్మదిన వేడుకలో పాల్గొని ఆశీర్వదించిన మాజీ ప్రభుత్వ విప్, ఆలేరు తాజామాజీ శాసనసభ్యులు గొంగిడి సునీత, మాజీ డిసిసిబి చైర్మన్, టెస్కబ్ మాజీ వైస్ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి, మండల అధ్యక్షులు ఎండి ఖలీల్, ముగల శ్రీనివాస్, గడ్డమిది మహోదయ్, బిఆర్ఎస్వీ మండల కన్వీనర్ దయాకర్,తదితరులు పాల్గొన్నారు.



## అర్వణపల్లి వట్టివాగుపై హై లెవెల్ బ్రిడ్జి నిర్మించాలి

**● సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ ఆకుల రాజు**





**తొలి అక్షరం/కేసముద్రం ఆగస్టు 13:** సిపిఎం పార్టీ కేసముద్రం మండల కమిటీ ఆధ్వర్యంలో వట్టి వాగు సందర్శించి ఆందోళన చేయడం జరిగింది, ఈ సందర్భంగా కేసముద్రం సిపిఎం పార్టీనిర్మాణ బాధ్యులు ఆకుల రాజు మాట్లాడుతూ అర్వణపల్లి గ్రామంలో వట్టి వాగు పై లో లెవెల్ వంతెన ఉండడం వల్ల వర్షాకాలం వరద ఉధృతి పెరిగితే కేసముద్రం గూడూరు రాకపోకలు రవాణా వ్యవస్థ ఆగిపోయి, ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని గతంలో అధికారుల దృష్టికి తీసుకు వెళ్లడం వల్ల హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణం కొరకు మూడు కోట్ల రూపాయలునిధులు కేటాయించారు, కానీ బ్రిడ్జి నిర్మాణ పనులు ప్రారంభించలేదు, ఈ వర్షాకాలం ఉప్పరపల్లి,అర్వణ పెల్లి గ్రామాల ప్రజలు రైతులు వరదలతో పొలాలు ఇసుక మేటపెట్టి, నష్టపోయి ఇబ్బందులు పడుతూ అసౌకర్యానికి గురవుతున్నారు, తక్షణమేఅధికారులు స్పందించి టెండర్లకు ఆహ్వానించి, బ్రిడ్జి నిర్మాణ పనులు ప్రారంభించాలని, ఆయన అన్నారు. సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గోడిశాల.వెంకన్న, మండల కమిటీ సభ్యులు బొబ్బల. యాకూబ్ రెడ్డి, చాగంటి. కిషన్, మోడెం. వెంకటేశ్వర్లు, కావేటి. నరసయ్య, నీరుటి. జలంధర్, తాడబోయిన.శ్రీశైలం, జల్లె. జయరాజ్, అల్పుగొండ. సావిత్ర, సోమరపు. ఎల్లయ్య, జాటోత్ .వెంకన్న ఎల్లయ్య తదితరులు పాల్గొనడం జరిగింది.

## హర్ ఘర్ తిరంగా యాత్ర





**తొలి అక్షరం/వలిగొండ ఆగస్టు.13:** భారతీయ జనతా పార్టీ వలిగొండ మండల శాఖ అధ్యక్షుడు శ్రీ బోళ్ల సుదర్శన్ గారి ఆధ్వర్యంలో 79వ భారత స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని భారత ప్రధాని గౌరవ శ్రీ నరేంద్ర మోడీ గారి పిలుపుమేరకు వలిగొండ పట్టణంలో హర్ ఘర్ తిరంగ్ యాత్ర, జాతీయ జెండా వితరణ కార్యక్రమానీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలు, యువకులు, ప్రతి ఒక్క పౌరుడు దేశం పైన, జాతీయ భావాన్ని పెంపొందించుకోవాలని. అదేవిధంగా దేశ వ్యతిరేక శక్తులను తిప్పి కొట్టాలని వారు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు సీ,యన్ ,రెడ్డి గారు,ఏలే చంద్రశేఖర్ గారు, జిల్లా కార్యదర్శి కొప్పుల యాది రెడ్డి గారు, మహిళా మోర్చా జిల్లా కార్యదర్శి మందుల లక్ష్మి, కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి కందుల తానేష, జిల్లా కార్యవర్గ సభ్యులు బోడిగే ఆనంద్, బచ్చు శ్రీనివాస్, సీనియర్ నాయకులు బంధారపు రాములు, మైసొల్ల మచ్చ గిరి ఉప సర్పంచ్, మండల ఉపాధ్యక్షులు మందుల నాగరాజు, మండల ప్రధాన కార్యదర్శి లోడే లింగస్వామి గౌడ్, యువర్ మోర్చా జిల్లా కార్యదర్శి అమర్, మండలమహిళా మోర్చా అధ్యక్షురాలు చిన్నం అంజమ్మ, ఎస్సీ మోర్చా మండల అధ్యక్షుడు పల్లెర్ల నరసింహ, యువ మోర్చా మండల అధ్యక్షుడు రంజిత్ రెడ్డి, కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు కొత్త రామచంద్రం, బిజెపి మండల నాయకులు దయ్యాల వెంకటేశం, అప్పి శెట్టి సంతోష్, యువ మోర్చా అసెంబ్లీ కన్వీనర్ బుంగమట్ల మహేష్, దంతూరి అరుణ్, యువ మోర్చా మండల ప్రధాన కార్యదర్శి శివరంజన్ రెడ్డి,కీర్తి వెంకటేశం, ఎర్రవోలు జంగయ్య, లింగస్వామి, బిక్షం, ఆవుల బిక్షం, కృష్ణ , రాజేశ్వర చారి, శ్రీను, లింగస్వామి తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

## పల్లెర్లలో ఘనంగా బోనాల పండగ

**● ముత్యాలమ్మ వారికీ ప్రత్యేక పూజలు చేసిన మాజీ సర్పంచ్ నాయిని నర్సింహా రెడ్డి**





**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, ఆగస్టు 13:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం)మండలం పల్లెర్ల గ్రామంలో ఘనంగా బోనాల పండగను మాజీ సర్పంచ్ నాయిని నర్సింహా రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ముత్యాలమ్మ వారికీ దుప దీప నైవేద్యాలతో మహిళాలు బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. మాజీ సర్పంచ్ నాయిని నర్సింహా రెడ్డి మాట్లాడుతూ స్త్రీలకు మాత్రమే పరిమితమైన పండుగలు బోనాలు,బతుకమ్మ,తెలంగాణ సంస్కృతిలో కనిపించే గొప్ప పండుగలు ఇందులో బోనాలకు ఒక విశిష్టత మహిళలు ఆత్మవిశ్వాసంతో సగర్వంగా తలెత్తుకొని జరుపుకునే అవకాశం ఇస్తుంది. బోనం ఎందుకంటే తల దించితే బోనం ఎత్తలేరు అమ్మవారు తనకు సమర్పించే బోనం ద్వారా మహిళలకు ఎంత గొప్ప అవకాశం కల్పించింది. ముత్యాలమ్మ వారి ఆశీస్సులతో గ్రామ ప్రజలందరూ పాడి పంటలు మంచిగా ఉండాలని అమ్మవారిని వేడుకున్నారు.కృష్ణారెడ్డి,నర్సింహా రెడ్డి మాధవరెడ్డి, మధుసూదన్ రెడ్డి, మల్లయ్య, ఆనంద్,నరేందర్ రెడ్డి, యాదిరెడ్డి, నర్సిరెడ్డి, వెంకటయ్య, శేఖర్ రెడ్డి, నర్సింహా, క్రాంతికుమార్, పాల్గొన్నారు.

## అసభ్య పదజాలంతో దుర్భాషలాడిన పంచాయితీ కార్యదర్శి పై ఫిర్యాదు



**తొలి అక్షరం/మిర్యాలగూడ,ఆగస్ట13:** వేములపల్లి మండల కేంద్రానికి చెందిన పంచాయతీ కార్యదర్శి పై వేములపల్లి గ్రామ తాజా మాజీ పదవ వార్డ్ మెంబర్ పుట్టల సందీప్ బుధవారం సబ్ కలెక్టర్, పంచాయతీరాజ్ అధికారులకు ఫిర్యాదు చేయడం జరిగింది. వివరాల్లోకెళితే వేములపల్లిలో బోనాల పండుగ సందర్భంగ స్థానిక పెద్దమనుషులు కొంతమంది చందాలు వేసి పండుగను జరిపించడం జరిగిందని. ఇట్టి విషయమై పుట్టల సందీప్ పంచాయతీ కార్యదర్శి కి ఫోన్ చేసి దాతల పేర్లు గ్రూపులో పెట్టగలరు ఊరిలోని పెద్దమనుషులు చూస్తారు అనగ అసభ్య పదజాలంతో దూషించారని ఇట్టి విషయమై పై అధికారులకు ఫిర్యాదు చేయడం జరిగిందని సందీప్ అన్నాడు

## సిపిఐ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి



**తొలి అక్షరం/కేసముద్రం ఆగస్టు 13:** భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ )రాష్ట్ర మహాసభలు ఈనెల20 నుంచి22 వరకు మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లాలోని గాజుల రామారంలో జరుగుతున్నాయని ఈ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని సిపిఐ మండల కన్వీనర్ చొప్పరి శేఖర్ అన్నారు. బుధవారం కేసముద్రం మున్సిపాలిటీ కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్లో రాష్ట్ర మహాసభ పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా చొప్పరి శేఖర్ మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి సర్కార్ మత తత్వ విధానాలతో దేశంలో అరాచక పాలన కొనసాగిస్తుందన్నారు. కార్మికుల పోరాడు సాధించుకున్న కార్మిక చట్టాలను కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా మారుస్తుందని అన్నారు. రైతు వ్యతిరేక నల్ల చట్టాలను తీసుకొచ్చి రైతును తన భూమిలో తానే కూలిగా మారే విధంగా తీసుకొచ్చిందన్నారు. నిరుద్యోగ సమస్య ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉందన్నారు. నిత్యవసర సరుకుల ధరలను రోజురోజుకు పెంచడం వలన పేద మధ్యతరగతి ప్రజలు తీవ్ర ఇబ్బందుల గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పెట్టుబడిదారులకు అనేక రాయితి లీ స్తూ పేద ప్రజలపై పెను భారం మోపుతుందన్నారు. ఈ రాష్ట్ర మహాసభల్లో కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై చర్చించి, కేంద్రం నుంచి బిజెపి సర్కార్ ను గద్దె దించేందుకు భవిష్యత్తు కార్యచరణ రూపొందిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు మంద భాస్కర్, కాసు సాయి చరణ్, ఎస్.కె ఇమామ్, మడత నారాయణ,భూక్య శ్రీనివాస్,దల్వాయి కిషన్ రావు తదితరులు పాల్గొన్నారు.

## హర్ ఘర్ తిరంగ.. ఆజాదీ కా అమృత్ మహోత్సవ్



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, ఆగస్టు 13:** హర్ ఘర్ తిరంగ" అనేది ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ లో భాగంగా దేశభక్తిని ప్రతిబింబించేందుకు ప్రారంభించబడిన గొప్ప జాతీయ కార్యక్రమం. ఈ కార్యక్రమం ద్వారా ప్రతి భారతీయుడు తమ ఇంటిపై జాతీయ జెండా ఎగురవేయడం దీని ప్రధాన ఉద్దేశం – ఇది మన స్వాతంత్ర్య సమరయోధులకి ఘనమైన నివాళిగా నిలుస్తుంది. ఈ సందర్భంగా పాలడుగు గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని శుద్ధికరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా జమ్ము రమేష్ ఎంపిటిసి ప్రబారి షేక్ సయ్యద్, మండల పార్టీ అధ్యక్షులు గుదె మధుసూదన్ యాదవ్, మండల ఎస్సీ మోర్చా కొంపెల్లి గణేష్, మండల ప్రధాన కార్యదర్శులు పైళ్ల సతీష్, వేముల దశరథ, ఉపాధ్యక్షులు గుంటి సతీష్, భూత్ అధ్యక్షులు ముక్కాముల గణేష్ ఆళ్ల శివప్రసాద్, బరిగెల పుల్లయ్య, శ్యామల నరేందర్, కందికట్ల అజయ్, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

## స్పోర్ట్స్ డ్రెస్, ఐడి కార్డ్స్, షూస్, బెల్ట్‌లు బహుకరించిన రమణారెడ్డి



**తొలి అక్షరం/వలిగొండ.13:** పుట్టిన ఊరికి సేవ చేయాలనే సంకల్పంతో ప్రభుత్వ పాఠశాలలను ప్రైవేటు పాఠశాలలకు దీటుగా తీర్చిదిద్దాలనే సదుద్దేశంతో మండలంలోని వెల్వర్తి గ్రామానికి చెందిన బొడ్డు రమణారెడ్డి గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఎంపీపీఎస్ సెంటర్ పాఠశాల, ఎంపీపీఎస్ హరిజనవాడ పాఠశాలల విద్యార్థులందరికీ స్పోర్ట్స్ డ్రెస్, షూస్, ఐడెంటి కార్డు, మరియు బెల్ట్ లు ఉపాధ్యాయులు, గ్రామ పెద్దల సమక్షంలో మంగళవారం విద్యార్థినీ, విద్యార్థులకు అందజేశారు. వెంకటరమణారెడ్డి గ్రామ ప్రభుత్వ పాఠశాలల మీద ప్రేమతో దాదాపు 3,00,000 రూపాయలు విలువగల మెటీరియల్ ఇప్పించడం జరిగింది. అదేవిధంగా సెంటర్ ప్రాథమిక పాఠశాల, హరిజనవాడ ప్రాథమిక పాఠశాలలకు కూడా విద్యార్థులందరికీ స్పోర్ట్స్ డ్రెస్ షూస్, నోట్ బుక్స్, బెంచీలు, పెయింటింగ్ వేయించి గొప్ప దాతృత్వం చాటుకున్న వెంకటరమణారెడ్డికి పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, గ్రామ యువత, తల్లిదండ్రులు ఈ సందర్భంగా ఆయనకు కృతజ్ఞతలు తెలియజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బొడ్డు రమణారెడ్డి మాట్లాడుతూ సొంత ఊరుపై ఉన్న మమకారంతో ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పేద విద్యార్థులకు సహాయం చేయడం సంతోషంగా ఉందని, ముందు ముందు గ్రామంలో ఇలాంటి సేవా కార్యక్రమాలు చేయడానికి ముందంజలో ఉంటానని అన్నారు. భవిష్యత్తులో ప్రభుత్వ పాఠశాలను కాపాడే క్రమంలో గ్రామంలోని పెద్దలు, యువత ముందుకు రావాలని ఈ సందర్భంగా ప్రధాన ఉపాధ్యాయులు కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ ఉక్కుర్తి స్వామి, మాజీ పాల సంఘం చైర్మన్ బూడిద పాపయ్య, చెవ్వ వెంకటేశం, కలుకూరి శంకరయ్య, మాజీ వార్డ్ మెంబర్లు, పెద్దలు, యువత, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# క్విట్ ఇండియా స్ఫూర్తితో కార్పొరేట్ సంస్థల లూటీ నుండి దేశాన్ని ,వ్యవసాయ రంగాన్ని , కార్మిక చట్టాలను కాపాడుకుందాం

సిఐటియు, రైతు , వ్యవసాయ కార్మిక సంఘాల పిలుపు

**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, ఆగస్టు 13:** నాడు ఈస్ట్ ఇండియా కంపెనీ దేశ సంపదను దోసుకుతింటే నేడు మన ఇండియాలోని కార్పొరేట్ కంపెనీలు దేశ సంపదను దోసుకతింటున్నాయని ఈ దోపిడికి వ్యతిరేకంగా వ్యవసాయ రంగాన్ని , కార్మిక చట్టాలను కాపాడుకునేందుకు ఐక్యంగా ఉద్యమాలు నిర్వహిద్దామని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కొండమడుగు నర్సింహ, సిఐటియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు దాసరి పాండు, కల్లూరు మల్లేశం, తెలంగాణ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కోమటిరెడ్డి చంద్రారెడ్డి పిలుపునిచ్చారు.మోడీ విధానాలకు వ్యతిరేకంగా నాటి క్విట్ ఇండియా స్ఫూర్తితో క్విట్ కార్పోరేటును వ్యతిరేకిస్తూ దేశవ్యాప్త నిరసనలో భాగంగా యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం దగ్గర ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు పాల్గొని మాట్లాడుతూ అమెరికా టారిఫ్ లతో బెదిరించి మన వ్యవసాయ రంగన్ని నాశనం చేయడం కోసం సిద్ధమయ్యారని విమర్శించారు. నాడు ఈస్ట్ ఇండియా కంపెనీ నేడు అమెరికా టారిఫ్ ల లక్ష్యం ఒక్కటే మన సంపద, మన వనరులను దోసుకోవటం, ఆక్రమించుకోవటమే అని అన్నారు. మన దేశ కార్పొరేట్లు, కంపెనీలు మన సంపదను మోడీ ప్రభుత్వం అండతో కొల్లగొడుతున్నవని విమర్శించారు. ఇప్పుడు వారి కండ్లు



వ్యవసాయం మీద పడ్డవని ఆగ్రో బిజినెస్ పేరుతో భూములు, వ్యవసాయ ఉత్పత్తులను, మైనింగ్ లను, ప్రాజెక్టులను, అడవులను, చివరికి మనం పీల్చే గాలిని కూడా స్వాదినం చేసుకుంటున్నారని ఆవేదన వెలిబుచ్చారు. మన వ్యవసాయం అంటే 70 లక్షల కోట్ల రూపాయల జిడిపి అని అన్నారు. మన దేశంలోని కార్పొరేట్ కంపెనీలు ఈ ఉత్పత్తిని ఆక్రమించు కోవటానికి ప్రయత్నిస్తున్నాయని విమర్శించారు. ట్రంప్ మన వ్యవసాయ ఉత్పత్తులను ప్రజలు కొనుగోలు చేయకుండా వారి దేశ ఉత్పత్తులను మనకు ఎగుమతి చేయడానికి టారిఫ్ లతో బెదిరిస్తున్నారని అన్నారు. మన విశ్వగురుకు అమెరికాను ఖండించే ధైర్యం లేదని అన్నారు. ఎందుకు అంటే మోడీ మానస పుత్రులైన అదానీ, అంబానీ లాంటి వాళ్ళు అంతర్జాతీయ దోపిడీకి ఎగబాకలంటే ట్రంప్ అండ ఉండాలని చూస్తున్నారని అన్నారు. అమెరికా ఉత్పత్తులు వస్తే మన దేశ వ్యవసాయం సర్వం నాశనం అవుతుందని, రైతులతో పాటు మొత్తం గ్రామీణ ప్రజల జీవితాలు చిందర వందర అవుతాయని ఆవేదన వెలిబుచ్చారు. భూములు, ఆహార భద్రత, వనరులు, అడవులు , ఉత్పత్తులు చివరికి రాజ్యాంగ స్ఫూర్తి కూడా కంపెనీల చేతుల్లోకి వెళ్తాయని అన్నారు. నాటి ఈస్ట్ ఇండియా కంపెనీ దోపిడీని నేటి మన దేశంలోని కార్పొరేట్ కంపెనీలు పోషిస్తున్నయని అన్నారు. ఆనాడు క్విట్ ఇండియా ఉద్యమంతో బ్రిటిష్ సామ్రాజ్యాన్ని ఓడించామని నేడు అదే స్ఫూర్తితో మన కార్పొరేట్ సంస్థల దోపిడిని, అమెరికా సామ్రాజ్య వాదాన్ని ఓడించి దేశాన్ని కాపాడు కోవాలని, గ్రామలను, ప్రజలను రక్షించు కోవాలని వారు పిలుపునిచ్చారు.ఇంకా ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేష్ , సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు మాయ కృష్ణ , రజక వృత్తిదారుల సంఘం జిల్లా కార్యదర్శి వడ్డెబోయిన వెంకటేష్, ఎస్ఎఫ్ఐ మాజీ జిల్లా కార్యదర్శి వనం రాజు, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు ఈర్ల రాహుల్, ఐద్వా భువనగిరి మండల కార్యదర్శి కొండమడుగు నాగమణి, ప్రజాసంఘాల నాయకులు యండి. బాబు, పూదరి రామచందర్, ఆడెపు వెంకటేష్, రవి, పొట్ట సునీత తదితరులు పాల్గొన్నారు.

## నోరిక్స్ మెన్స్ వేర్ ప్రారంభోత్సవంలో టీజేయు జిల్లా అధ్యక్షులు షానూర్ బాబా



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో,ఆగస్టు 13:** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణంలో నూతనంగా నోరిక్స్ మెన్స్ వేర్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ శానూర్ బాబా.అనంతరం షాపు యజమానులు సాయిరాం, భరత్, మహేష్ శుభాకాంక్షలు తెలిపారు.వారితో పాటు జర్నలిస్టులు సత్యం, నరేష్, మహేష్ ,నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## బోనాల ఉత్సవాలలో ప్రభుత్వ విప్





**తొలి అక్షరం/దంతాలపల్లి ఆగస్ట్ 13:** దంతాలపల్లి మండల కేంద్రంలోని దోమల లక్ష్మీ కీ ఫస్ట్ లెవెల్ లక్ష రూపాయల బిల్లు బ్యాంకులో జమగాడంతో వారికి అట్టి చెక్కును అందించి ఇంటి నిర్మాణా పనులను పరిశీలించి ఇంటి నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేసుకుంటే మిగతా బిల్లులు కూడా సకాల సమయంలో పడేవిధంగా చూసుకుంటానని ప్రభుత్వ విప్ డోర్నకల్ శాసనసభ్యులు డాక్టర్ రామచంద్రనాయక్ వారి కుటుంబానికి భరోసా కల్పించడం జరిగింది.అనంతరం మండల కేంద్రంలో బోనాల పండుగ సందర్భంగా ముత్యాలమ్మ తల్లి గుడి దగ్గర కొబ్బరికాయ కొట్టి పూజలు నిర్వహించి బోనాల ఉత్సవాలలో పాల్గొని పోతరాజులతో చిందేసిన ప్రభుత్వ విప్ డోర్నకల్ శాసనసభ్యులు డాక్టర్ రామచంద్రనాయక్ అయన వెంట నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు ఉన్నారు.

# చేయూత పెన్షన్ దారుల ఆలేరు నియోజకవర్గ సన్నాహక సభ

### ముఖ్య అతిథిగా పాల్గొన్న మంద కృష్ణ మాదిగ

**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, ఆగస్టు 13:** వికలాంగుల పెన్షన్ రూ 6 వేలకు పెంచాలని వృద్దులు వితంతువులు ఒంటరి మహిళలతో పాటు మొత్తం చేయూత పెన్షన్లన్నీ నాలుగువేలకు పెంచాలని డిమాండ్ చేస్తూ ఆలేరు పట్టణంలోని వై యన్ ఎస్ ఫంక్షన్ హాల్లో చేయూత పెన్షన్ దార్ల నియోజకవర్గ సన్నాహక సభను నిర్వహించడం జరిగింది.ఈ సభకు విహెచ్పీఎస్ నేత జాలపు సిద్దా రెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సభకు విహెచ్పీఎస్ నేత లోడి ధనుంజయ్య గౌడ్ స్వాగత ఉపన్యాసం చేశారు.ఈ సభలో ముఖ్యఅతిథిగా పెన్షన్ దారుల ఆశాజ్యోతి పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ పాల్గొన్నారు.ఈ సభలో మంద కృష్ణ మాదిగ మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన వెంటనే చేయూత పెన్షన్లు పెంచుతామని హామీ ఇచ్చిన రేవంత్ రెడ్డి దారుణంగా మోసం చేయడం జరిగిందని అన్నారు. ముఖ్యమంత్రి పదవి చేపట్టి 20 నెలలు గడుస్తున్న ఒక్క రూపాయి పెన్షన్ కూడా పెరగలేదని అన్నారు. ముఖ్యమంత్రి పెన్షన్ పెంచకుండా ద్రోహం చేస్తుంటే ప్రతిపక్ష పార్టీలు కనీసం మాట్లాడకుండా పెన్షన్



దారులను మోసం చేస్తున్నాయని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బంగ్లాలో పుట్టి వచ్చిన నాయకుడు , ప్రతిపక్ష నేత కేసిఆర్ గడీల నుండి పుట్టి వచ్చిన నాయకుడు , అందుకే పెన్షన్ దారుల పక్షాన వాళ్లు నిలబడడం లేదని అన్నారు. తాను గుడిసెలో పుట్టిన బిడ్డగా పెన్షన్ దారుల పక్షాన పోరాటం చేయడానికి ముందుకు వచ్చానని తెలిపారు. పెన్షన్లు పెరిగేంత వరకు పోరాటం ఆపేది లేదని స్పష్టం చేశారు. సెప్టెంబర్ 3 న హైదరాబాద్ లో జరిగే చేయూత పెన్షన్ దారుల మహా గర్జనకు ప్రతి గ్రామం నుండి పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు.ఈ సభకు ఆలేరు నియోజకవర్గంలోని వివిధ మండలాల నుండి పెన్సన్ దారులు పెద్ద ఎత్తున కదలి వచ్చారు.ఈ కార్యక్రమంలో వి ఎచ్ పి యస్ నాయకులు గుజ్జ అశోక్, బండ జహంగీర్, ఎండి ఉస్మాన్,మల్గా సత్తయ్య,ఒంటరి మహిళ, వృద్ధుల వితంతువుల, బీడీ కార్మిక సంఘం నాయకులు దాస్యపు కవిత, లక్ష్మీ,అనిత,ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ, విహెచ్పీఎస్ మరియు అనుబంధ సంఘాల నాయకులు ఎమ్మార్పియస్ జిల్లా ఇంచార్జీ బిర్రు మహేందర్ మాదిగ,ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ,ఎమ్మార్పియస్ జిల్లా అధ్యక్షులు దుబ్బ రామకృష్ణ మాదిగ,ఎమ్మార్పియస్ తొలితరం నేత జాతీయ నాయకులు కందుల శంకర్ మాదిగ, రాష్ట్ర కార్యదర్శి ఇటుకల దేవేందర్ మాదిగ,ఎంఎస్పీ జిల్లా అధికార ప్రతినిధి సందేల శ్రీనివాస్ మాదిగ, మందుల లింగ స్వామి మాదిగ, ఆకారపు లక్ష్మీ నారాయణ, మైలారం జంగయ్య,ఆడెపు శ్రీనివాస్, బూడిద జానీ మాదిగ, గోపాల్ దాస్ యాదగిరి మాదిగ, సిరిపురం శ్రీనివాస్, జామ సుధాకర్, మార్కెట్ డైరెక్టర్ చిలుకు కిష్టయ్య, పుట్టల కిష్టయ్య, కందుల నర్సింగ్ రావ్,మైలారం రామకృష్ణ మాదిగ, బొర్రా నర్సింహ్మా, యాట చందు,బాషాబోయిన ఐలయ్య, హరి నాయక్,తదితరులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



## నూతన వధూవరులని ఆశీర్వదించిన నర్సంపేట పిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి

**-నర్సంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు బొంపల్లి దేవేందర్ రావు.**



**తొలి అక్షరం/నెక్కొండ ఆగస్టు 13:** వరంగల్ జిల్లా నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి రథసారధి రంగు హరికృష్ణ–రమ్యల వివాహ వేడుకకి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన నర్సంపేట పిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి,నర్సంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ పాల్వాయి శ్రీనివాస్, కిసాన్ సెల్ వరంగల్ జిల్లా అధ్యక్షులు బొంపల్లి దేవేందర్రావు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్ నర్సంపేట కోర్టు ఏజీపీ అడ్వకేట్ బండి శివకుమార్, నెక్కొండ మార్కెట్ కమిటీ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సింగం ప్రశాంత్,నెక్కొండ మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ రావుల తిరుపతిరెడ్డి, బూరుగు నరేష్ పాల్గొన్నారు.

# కేసముద్రంలో ఘనంగా ‘హర్ ఘర్ తిరంగా’ కార్యక్రమం..

### కులం, మతం, ప్రాంతాలకు అతీతంగా భారతీయులంతా ఒక్కటే: జిల్లా అధ్యక్షుడు వల్లబు వెంకటేశ్వర్లు

### 100 అడుగుల జాతీయ జెండాతో ర్యాలీ,,

**తొలి అక్షరం/కేసముద్రం ఆగస్టు 13:** ఆగస్టు 15న స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని హర్ ఘర్ తిరంగా అభియాన్ కార్యక్రమములో భాగంగా భారతీయ జనతా పార్టీ కేసముద్రం మండల శాఖ అధ్యక్షుడు ఉప్పునూతల రమేష్ ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగా’ కార్యక్రమం పొట్టి శ్రీరాములు విగ్రహం దగ్గర నుండి స్వామి వివేకానంద విగ్రహం వర కు 100 అడుగుల జాతీయ జెండాతో ర్యాలీ భారీ ర్యాలీ నిర్వహించారు.కార్యక్రమ అనంతరం మండల మండల అధ్యక్షుడు ఉప్పునూతల రమేష్ మాట్లాడుతూ భారతీయ మువ్వన్నెల జెండా గొప్పతనం అందరికీ తెలిసేలా కేంద్ర ప్రభుత్వం ‘హర్ ఘర్ తిరంగా’ ప్రచార కార్యక్రమాన్ని చేపట్టిందని. జాతీయ జెండా స్ఫూర్తిని క్షేత్రస్థాయికి తీసుకెళ్లడంలో ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ,భారత జాతీయ పతాకాన్ని ప్రతి భారతీయుడి ఇంటిపై ఎగరవేసి దేశభక్తిని, జాతీయ సమైక్యతను చాటాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగ హాజరైన బీజేపీ జిల్లా అధ్యక్షుడు వల్లబు వెంకటేశ్వర్లు మాట్లాడుతూకులం, మతం, ప్రాంతాలకు అతీతంగా భారతీయులంతా ఒక్కటే అనే భావనను ముందుకు తీసుకెళ్లాలని . కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఈ ‘హర్ ఘర్ తిరంగా’ కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిన బాధ్యత ప్రతి భారతీయుడిపైనా ఉందని పేర్కొన్నారు.స్వాతంత్ర స్ఫూర్తిని భావితరాలకు అందించాలన్న ఉద్దేశంతో ప్రతి ఇంట త్రివర్ణ పతాకాన్ని ఆగస్టు 15వ తేదీన ఎగురవేయాలని అన్నారు. హర్ ఘర్ తిరంగా ర్యాలీ చేపట్టడం స్వాతంత్ర దినోత్సవ ఔన్నత్యాన్ని ప్రస్ఫుటపరిచిందని అన్నారు. గడిచిన 78 ఏళ్లుగా అనేక సవాళ్ళను ఎదుర్కొంటూ భారతదేశం ఎంతో ఘననీయమైన అభివఅద్ధిని సాధించిందని ఇదే ఒరవడితో మరింత ముందుకు సాగాలని ఆకాంక్షను వ్యక్తం చేశారు.కార్యక్రమంలో జిల్లా కోశాధికారి వోలం శ్రీనివాస్, ,జిల్లా కౌన్సిల్ సభ్యుడు పొదిల నరసింహ రెడ్డి,జిల్లాకార్యదర్శి రామడుగు వెంకటాచారి, బీజేపీ మండల ప్రధాన కార్యదర్శులు బోగోజు నాగేశ్వర చారి ,బోనగిరి ఉపేందర్, సీనియర్ నాయకులు,గాంధీ వెంకట్ రెడ్డి లెంకలపల్లి శ్రీనివాస్, బచ్చు లక్ష్మీనారాయణ, మహమ్మద్ ఖాసిం మల్యాల రాములు , మండల నాయకులు ఎలబోయిన, కర్ణాకర్ , వెంకటేష్ , , జాతోత్ రమేష్, ,సింగంశెట్టి మధుకర్, బనోత్ సంపత్, వెంకటగిరి వెంకన్న, కంచు సురేందర్, జుజ్జూరు వీరభద్ర చారి, జాటోత్ గణేష్, ఇండ్ల వెంకన్న, తడిశెట్టి కరుణాకర్, గుంజ శ్రీనివాస్ రావు,బెజ్జం సురేష్, పల్సర్ రవీందర్ గౌడ్, బొల్లోజు వీరన్న చారి, కొడకండ్ల సంపత్ రెడ్డి,ఉపేందర్,పాల్గొన్నారు.





## మానవతా విలువలకు నిదర్శనంగా రాయికల్ శ్రీనివాస్ సహాయం

**- గ్రామ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు శ్రీనివాస్ బాధిత కుటుంబాని పరామర్శ ఆర్థిక సహాయం**



**తొలి అక్షరం/షాద్ నగర్, ఆగస్టు 13:** రంగారెడ్డి జిల్లా ఫరుక్ నగర్ మండలంలోని రాయికల్ గ్రామానికి చెందిన ఎర్రోళ్ల యాదయ్య నిన్న మృతి చెందిన విషయం తెలుసుకున్న సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు శ్రీనివాస్, ఈ రోజు యాదయ్య నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. బాధిత కుటుంబానికి మనోధైర్యం కల్పిస్తూ, వారి ఆర్థిక సమస్యలను కొంత మేర తగ్గించే ఉద్దేశంతో శ్రీనివాస్ తన వ్యక్తిగతంగా రూ.5,000/– ఆర్థిక సహాయం అందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కుటుంబానికి పార్టీ తరఫున అన్ని విధాల సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. గ్రామంలోని ప్రజలకు ప్రతి ఒక్కరికి అండగా ఉంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఎర్రోళ్ల యాదయ్య, కృష్ణయ్య, చాకలి యాదయ్య, సంద వేణు, సత్యం, శ్రీకాంత్, బాలు, సందీప్, సతీష్, శ్రీకాంత్, రాఘవేందర్, చిన్నయ్య, సురేష్, వంశీ, బన్నీ మరియు తదితరులు పాల్గొన్నారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన నర్సంపేట పిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి



**తొలి అక్షరం/నెక్కొండ ఆగస్టు 13:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రానికి చెందిన మోడెం గోపి వారి కూతురి వివాహ వేడుకకి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన నర్సంపేట పిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి,నెక్కొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఈదునూరి సాయి కృష్ణ, నర్సంపేట కోర్టు ఏజిపి అడ్వకేట్ బండి శివకుమార్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి,మైనార్టీ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎండి అన్వర్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సింగం ప్రశాంత్, నూతన వధూవరులను ఆశీర్వదించారు.

# ఝాన్సీ రెడ్డిని కలిసిన నూతన మసీదు కమిటీ సభ్యులు



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ పస్తం) ఆగస్టు 13:** తొర్రూర్ పట్టణ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో బుధవారం టిపిసిసి ఉపాధ్యక్షురాలు హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్రెడ్డి ని తొర్రూర్ జమా మసీద్ నూతన కమిటీ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువా, పుష్ప పుచ్ఛంతో ఘనంగా సత్కరించారు. అనంతరం నూతనంగా ఎన్నికైన మజీద్ కమిటీ అధ్యక్షుడు మహమ్మద్ అలీమ్, ప్రధాన కార్యదర్శి మహమ్మద్ అమీర్, కోశాధికారి గౌస్ మొహినుద్దీన్, కమిటీ సభ్యులనుశాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ. కాంగ్రెస్ ప్రభుత్వం ముస్లిం ల సంక్షేమానికి కట్టుబడి ఉంటుందని,తొర్రూరులోని ముస్లిం కమ్యూనిటీ అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. ముస్లింల అభ్యున్నతికి తమ సహకారం ఎప్పటికి ఉంటుందని తెలిపారు. నూతన కమిటీ సభ్యులు మాట్లాడుతూ తమ ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ముస్లిం సోదరులు మహమ్మద్ మౌలానా పాషా, యం డి షబ్బీర్ అలీ, ఎండి యాకూబ్ పాషా,ఎస్ డి చాంద్ పాషా, ఎండీ యాకుబ్, ఎండి ఎజాస్, ఎండి గని, మహమ్మద్ ఇస్లాం,గుంశావలి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# చెర్లపాలెం గ్రామానికి మరో శుభవార్త

**గత కొద్ది రోజుల క్రితం కాలనీవాసుల కోరిక మేరకు ఎల్లమ్మ గుడికి విరాళం**

**ప్రస్తుతం చర్లపాలెంలో ముత్యాలమ్మ గుడి పునర్నిర్మాణం**

**అనుమండ్ల మాధవరెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు**



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ పస్తం) ఆగస్టు 13:** చర్లపాలెం గ్రామంలోని ముత్యాలమ్మ గుడి పునర్నిర్మాణానికి అనుమండ్ల మాధవరెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ముందుకు వచ్చింది. గత కొన్నేళ్లుగా శిథిలావస్థలో ఉన్న ఆలయాన్ని కొత్తగా నిర్మించేందుకు అవసరమైన మొత్తాన్ని ట్రస్ట్ భరిస్తుందని తొర్రూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అనుమండ్ల తిరుపతిరెడ్డి తెలిపారు. బోనాల పండుగ సందర్భంగా గ్రామాన్ని సందర్శించిన ఆయన, ముత్యాలమ్మ గుడి నిర్మాణం త్వరలో ప్రారంభించి గ్రామస్తుల ఆశయాన్ని నెరవేర్చడమే మా లక్ష్యం అని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా తిరుపతిరెడ్డి మాట్లాడుతూ...ముత్యాలమ్మ తల్లి ఆశీస్సులు, గ్రామ ప్రజల ఏకతతో ఈ పనులు వేగంగా పూర్తి చేసి వచ్చే ఏడాది బోనాల పండుగకు ముందే గుడి నిర్మాణం పూర్తి చేసి, కొత్త గుడికి భక్తులు దర్శనానికి సిద్ధం కావాలని మార్కెట్ కమిటీ చైర్మన్ అనుమాండ్ల తిరుపతి రెడ్డి అన్నారు.ఈ వార్త తెలిసిన వెంటనే పెద్దలు, మహిళలు, యువతీ,యువకులు తిరుపతి రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. బోనాల సందర్భంగా తల్లిని దర్శించుకున్న భక్తులు మాట్లాడుతూ...మా బాల్యం నుండి ఉన్న కల ఇప్పుడు నెరవేరబోతోంది. మా తరాలవారు కొత్త గుడిలో తల్లిని దర్శించుకునే రోజు దగ్గరలోనే ఉంది అని తెలిపారు.ముత్యాలమ్మ గుడి కేవలం ఆరాధన స్థలం మాత్రమే కాదు, గ్రామ ఏకతకు ప్రతీక,పునర్నిర్మాణం పూర్తయిన రోజు చెర్లపాలెం చరిత్రలో బంగారు అక్షరాల్లో నిలిచిపోనుంది అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భక్తులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# నమస్తే తెలంగాణ పాత్రికేయుడు నాగన్న మాతృవియోగం

**● కుటుంబాన్ని ఓదార్చిన డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే డి ఎస్ రెడ్యానాయక్**





**తొలి అక్షరం/నర్సింహులపేట, ఆగష్టు. 13:** నరసింహులపేట మండల నమస్తే తెలంగాణ పాత్రికేడు కొమ్ములవంచ గ్రామానికి చెందిన సలుగు నాగన్న తల్లి సలుగు జయమ్మ కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధ పడుతూ బుధవారం ఉదయం మృతి చెందడం జరిగింది. ఆమె మరణ వార్త తెలుసుకున్న డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే డి ఎస్ రెడ్యానాయక్ మరియు కుమారుడు డి ఎస్ రవి చంద్ర కొమ్ములవంచ గ్రామానికి చేరుకొని మరణించిన జయమ్మ భౌతిక ఖాయం ఫై పూలమాల వేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చడం జరిగింది. ఈ కార్యక్రమంలో వారి వెంట బి ఆర్ ఎస్ మండల అధ్యక్షులు మైదం దేవేందర్,మాజీ వైస్ ఎం పీ పీ జాటోతు దేవేందర్, వంతడుపుల మాజీ సర్పంచ్ కుంభం సుధీర్ రెడ్డి,వెంకటేశ్వర్లు, మారపంగు వీరన్న, జాటోతు లింగ్యా నాయక్, హెూలీ నాయక్,సలుగు వెంకటేశ్వర్లు, డొనికెన రామన్న యువజన నాయకులు సురేష్ పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన నర్సంపేట పిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి



**తొలి అక్షరం/నెక్కొండ ఆగస్టు 13:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల గుండ్రపల్లి గ్రామానికి చెందిన గోపగాని శ్రీనాద్ వారి వివాహ వేడుకకి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన నర్సంపేట పిసిసి సభ్యులు రంజిత్ రెడ్డి, నెక్కొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్,పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఈదునూరి సాయి కృష్ణ, నర్సంపేట కోర్టు ఏజిపి అడ్వకేట్ బండి శివకుమార్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి, మైనార్టీ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎండి అన్వర్,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సింగం ప్రశాంత్, మడిపల్లి తులసిరామ్ నూతన వధూవరులను ఆశీర్వదించారు.

# మత్తును చిత్తు చేసే నషా ముక్తి భారత్ అభియాన్

**● మున్సిపల్ కమిషనర్ వక్కల శ్యాంసుందర్**



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ పస్తం) ఆగస్టు 13:** నషాముక్తి భారత్ అభియాన్ లో భాగంగా బుధవారం మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ వక్కల శ్యాంసుందర్ ఆధ్వర్యంలో సిడిపిఓ కమలాదేవి నషా ముక్తి భారత్ అభియాన్ ప్రతిజ్ఞ చేయించారు ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ వక్కల శ్యాంసుందర్ మాట్లాడుతూ. మాదకద్రవ్యాలకు యువత బానిసలై పోతున్నారని ముఖ్యంగా ఎక్కువ శాతం విద్యార్థుల్లో ఎక్కువగా ఉంటుందని కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితి ఏర్పడుతుందని అన్నారు దేశంలో మాదకద్రవ్య వినియోగదారుల సంఖ్య ఆరు కోట్లకు పైగా ఉందని వీళ్ళు ఎక్కువమంది 10 నుంచి 17 సంవత్సరముల వయస్సు వారే మాదకద్రవ్యాల వినియోగాన్ని అరికట్టడానికి దేశవ్యాప్తంగా 500 స్వచ్ఛంద సంస్థలకు ఆర్థిక సాయం అందిస్తోందని ప్రజల భాగస్వామ్యంతో మాత్రమే ఈ రుగ్మతను నివారించగలమన్న ఆలోచనతో నష ముక్తి భారత్ అభియాన్ కార్యక్రమం కేంద్ర సామాజిక న్యాయ మంత్రిత్వ శాఖ నేతృత్వంలో మొదలైందని అన్నారు. మత్తు బాధితులకు సరికొత్త జీవితాన్ని అందించడానికి తెలుగు రాష్ట్రాల్లో సుమారు 100 డి అడిక్షన్ సెంటర్లు అందుబాటులో ఉన్నాయని మరకత ద్రవ్యాలు తీసుకుంటే వ్యసన త్వరలో విచిత్ర అనుభూతులు కలుగుతుంటాయని మొదట్లో ఆనందం కలుగుతుందని రాను రాను శరీరం ఈ ప్రభావం తట్టుకోలేదని మునుపటిలా సంతోషం ఆనందం కలగవని అందువల్ల మరింత ఎక్కువ మోతాదులో తీసుకోవాలని కోరిక కలుగుతుందని కొంతకాలానికి అది కూడా చాలదని రాను రాను మోతాదు పెరిగిపోయి మెదడులోని నాడీ కణాల్లో మార్పులు వస్తాయి చివరికి మాదకద్రవ్యాలు లేకపోతే ఉండలేని దీనస్థితి వస్తుందని ఈ పరిస్థితుల్లో భారతదేశాన్ని మాటక ద్రవ్య రైతు సమాజంగా తీర్చిదిద్దాలని నశముక్తి భారత అభియాన్ కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టిందని అన్నారు మత్తుకు బానిసలైన వారిని ఇలాగో కష్టపడి ఈ కేంద్రాలకు తీసుకువస్తే మూడు నెలలపాటు చికిత్సలు వైద్య పరీక్షలు హిమోగ్లోబిన్ శాతం కాలేయం మూత్రపిండాల పనితీరు మానసిక స్థితిని పరిశీలిస్తారని క్షయ కామెర్లు సోకవిమోనని పరిశీలిస్తారు ఆ తర్వాత నాలుగు రోజులు సోషల్ వర్కర్లు సైక్రియాటిస్టులు డాక్టర్లు కౌన్సిలింగ్ ఇస్తారని ఒకసారి మత్తు అలవాటు మానిపించడంతో చేతులు వనకడం కోపతాపాలు ప్రదర్శించడం ఇంతగా ప్రవర్తించడం బాధితులు చేస్తుంటారని ఈ సమయంలో యాంటీ టాక్సికేషన్ మందులు అందిస్తారని అన్నారు ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్ శ్రీదేవి జూనియర్ అకౌంట్స్ ఆఫీసర్ సమర?నం వార్డ్ ఆఫీసర్లు పట్టాభి. కిరణ్. లావణ్య. ఉపేంద్ర. ముస్తఫా. శ్రీకాంత్ ఉపేందర్. మహేష్ తదితరులు పాల్గొన్నారు

# భారీ వర్షం ఎస్సీ కాలనీలో నిలిచిపోయిన వరద నీరు

**● పట్టించుకోని అధికారులు**

**● ప్రభుత్వాలు మారిన పట్టించుకోని ఎస్సీ కాలనీ ప్రజాప్రతినిధులు**




**తొలి అక్షరం/ నర్సింహులపేట ఆగస్టు 13 :** మండల కేంద్రంలో గత రెండు రోజుల నుండి భారీ వర్షం కురవడంతో , రోడ్లు మరియు కాలువలు జలమయమయ్యాయి,. ఎటు చూసినా వరద నీరు నిలిచిపోయినది, మండల కేంద్రంలో ఎస్సీ కాలనిలో ప్రతీ సంవత్సరం వర్షం తో కాలనీ వాసులు చాలా ఇబ్బంది పడుతున్నారు, ఎస్సీ కాలనీలో వర్షము కురిసిన నీరు ఎటు వెళ్లకుండా అక్కడే నిలిచిపోవడం వల్ల ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారు, నీరు ఉండటం వల్ల దోమలు ,క్రిమి కీటకాలు, పాములు బాగా తిరుగుతున్నాయి, ఈ నీరు నిల్వ ఉండటం వల్ల అంటురోగాలు ,జ్వరాలు వస్తున్నాయి, నీటిని కాలువల ద్వారా బయటకు పంపించాలని కాలనీ వాసులు ,ప్రభుత్వ అధికారులకు ,మరియు ప్రజా ప్రతినిధులకు విన్నవించుకున్నారు,, ఇప్పటి కైనా ప్రభుత్వం అధికారులు మరియు ప్రజా ప్రతినిధులు స్పందించి ఎస్సీ కాలనీలో నీరు ఉండకుండా చేయగలరని ఎస్సీ కాలనీ ప్రజలు కోరుతున్నారు

# నెక్కొండలో ఘనంగా హర్ ఘర్ తిరంగా వేడుకలు

**- నెక్కొండ మండల బిజెపి పార్టీ అధ్యక్షులు నాయిని అనూష -అశోక్ కుమార్**



**తొలి అక్షరం/నెక్కొండ ఆగస్టు 13:** వరంగల్ జిల్లా నీకు కొన్ని మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ (బీజేపీ) నెక్కొండ మండలాధ్యక్షుడు నాయిని అనూష– అశోక్ ఆధ్వర్యంలో ఈ రోజు "హర్ ఘర్ తిరంగా" కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు సన్నద్ధమవుతూ, దేశభక్తిని చాటి చెప్పే ఈ కార్యక్రమంలో భాగంగా పలు కార్యక్రమాలు జరిగాయి.ముందుగా నెక్కొండ పోలీస్ స్టేషన్ సమీపంలోని మహాత్మా గాంధీ మరియు డా. బి.ఆర్. అంబేద్కర్ విగ్రహాలకు బీజేపీ నాయకులు మరియు కార్యకర్తలు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం పెద్ద ఎత్తున బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో జాతీయ జెండాలను చేతబూని "భారత్ మాతా కీ జై" అంటూ నినాదాలు చేస్తూ వీధుల్లో సందడి చేశారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు దామచర్ల రామారావు, సుధానపు సారయ్య, ప్రధాన కార్యదర్శి రాంపల్లి రాజగోపాల్, సీనియర్ నాయకులు మరియు మాజీ అధ్యక్షులు సింగారపు సురేష్, లావుడియా శ్రీనివాస్, కాసాని వీరస్వామి, ఉల్లెంగుల రాజు, భరతం రాజు, రాకేష్, విజేందర్, వీరస్వామి తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం నెక్కొండలో దేశభక్తి వాతావరణాన్ని నింపింది.



# నూతన వధూవరులను ఆశీర్వదించిన నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం

**తొలి అక్షరం/రామన్నపేట ఆగస్టు 13:** రామన్నపేట మండలం దుబ్బాక గ్రామానికి చెందిన కంబాలపల్లి ధనుంజయ్య కుమారుడి వివాహానికి హాజరైయారు.రామన్నపేట పట్టణానికి చెందిన ఆకవరపు నర్సింహ చారి కుమార్తె వివాహానికి హాజరైయారురామన్నపేట మండలం శోభనాద్రిపురం గ్రామానికి చెందిన పరమేష్ సోదరి వివాహానికి హాజరైయారు.

# భారీ వర్షాల దృష్ట్యా గ్రామ ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**- ఎస్సై రామన్నపేట డి నాగరాజు**





**తొలి అక్షరం/రామన్నపేట ఆగస్టు 13:** రామన్నపేట పోలీస్ స్టేషన్ పరిధిలో ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు. రాష్ట్రవ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా వాగులు, కాలువలు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. అలాంటి సమయంలో ఎవరూ కూడా వాటిని దాటే ప్రయత్నం చేయకూడదని, అత్యవసరం అయితే తప్ప బయటకు వెళ్లరాదని సూచించారు.అలాగే, పాడుబడిన మిద్దెలు, పడిపోయే స్థితిలో ఉన్న ఇళ్లు, చెట్ల కింద, వాగుల వద్ద ఉండకూడదని ప్రజలకు సూచించారు. ముఖ్యంగా వచ్చే రెండు రోజులు అప్రమత్తంగా ఉండాలని, ఏవైనా ఇబ్బందులు కలిగితే వెంటనే 100 డయల్ చేసి పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.వ్యవసాయ పనులు ప్రారంభమయ్యే ఈ సమయంలో, రైతులు వర్షం కురుస్తున్న సమయంలో విద్యుత్ మోటార్ల వద్దకు వెళ్లి స్విచ్ ఆన్ చేయకూడదని, రోడ్ల పక్కన ఉన్న విద్యుత్ స్తంభాలను తాకకూడదని హెచ్చరించారు. లేకపోతే విద్యుత్ షాక్ వచ్చే ప్రమాదం ఉందని తెలిపారు.అదేవిధంగా, మోటార్ సైకిళ్లపై లేదా ఇతర వాహనాలతో ప్రయాణించే వారు వర్షంలో జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

# వివిధ కేసుల్లో పట్టుకున్న నల్ల బెల్లం పటిక ధ్వంసం చేసిన పోలీస్, ఎక్సైజ్ శాఖలు

**● ఒక కోటి తొమ్మిది లక్షల బెల్లం పట్టిక ధ్వంసం**









**తొలి అక్షరం,/డోర్నకల్ఆగష్టు13:** మహబూబాబాద్ మరియు తొర్రూర్ సబ్ డివిజన్ పరిధిలోని వివిధ కేసుల్లో పట్టుకున్న నల్ల బెల్లం మరియు పటికని ఈరోజు పోలీసు వారు మరియు ఎక్సైజ్ శాఖ వారు సంయుక్తంగా ధ్వంసం చేయడం జరిగింది.రెండు సబ్ డివిజన్ల బెల్లం మరియు పటిక విలువ ఒక కోటి 9 లక్షలు రూపాయలు. (1,09,00,000 )మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకాన్ ఐపీఎస్ ఆదేశాల మేరకు బుధవారంపోలీస్ విభాగం మరియు ఎక్సైజ్ శాఖ సంయుక్త చర్యలో భాగంగా, రూరల్ పీఎస్, టౌన్ పీఎస్, కేసముద్రం పీఎస్, కురవి పీఎస్ మరియు డోర్నకల్ పీఎస్ పరిధిలో వివిధ కేసుల్లో స్వాధీనం చేసుకున్న 500 క్వింటాళ్ల నల్ల బెల్లం మరియు 50 క్వింటాళ్ల పటిక ను రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని జమాండ్లపల్లి వద్ద ఉన్న మున్నేరు వాగు లో ధ్వంసం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో డీఎస్పీ తిరుపతి రావు, ఎక్సైజ్ సీఐ చిరంజీవి, రూరల్ సీఐ సర్వయ్య, కురవి ఎస్ఐ సతీష్ , టౌన్ ఎస్ఐ ప్రశాంత్ , రూరల్ ఎస్ఐ రవికిరణ్ , దీపిక మరియు ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం తొర్రూర్ సబ్ డివిజన్ పరిధిలో 69 కేసుల్లో 752 క్వింటాళ్ల నల్ల బెల్లం మరియు 60 క్వింటాళ్ల పటిక ను, బ్రాహ్మణ కోతపల్లి గ్రామం అకేరూ వాగు వద్ద, ఎక్సైజ్ సీఐ బూసా అశోక్ సమక్షంలో ధ్వంసం చేయబడింది.ఈ కార్యక్రమంలో తొర్రూర్ సీఐ టి.గణేష్, తొర్రూర్ ఎస్సై జి.ఉపేందర్, నెల్లికుదురు ఎస్సై చి.రమేష్, దంతాలపల్లి ఎస్సై పి.రాజు, నర్సింహులపేట ఎస్సై సురేష్, చిన్న గూడూరు ఎస్ఐ ప్రవీణ్ పోలీస్ సిబ్బంది తోపాటు తదితరులు పాల్గొన్నారు.

## దశదిన కార్యక్రమంలో పాల్గొన్న ఎస్.కె చాంద్





**తొలి అక్షరం/రామన్నపేట ఆగస్టు 13:** రామన్నపేట మండలం వెల్లంకి గ్రామానికి చెందిన తెలంగాణ ఉద్యమకారుడు డాక్టర్ నకిరేకంటి అశోక్ తండ్రి ఎర్రోళ్ల మల్లయ్య ఇటీవల మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎస్.కె చాంద్ సార్ డాక్టర్ అశోక్ నీ పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపినారు అనంతరం మల్లయ్య చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించినారుతెలంగాణ ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షులు నోముల శంకర్ ప్రొఫెసర్ రావిటి మల్లికార్జున్ కాసర్ల లింగం జంపాల నరసింహ కాటిరేవు బాల నరసింహ ఎర్రోళ్ల నరసింహ ఎర్రోళ్ల యాదయ్య ఎర్రోళ్ల స్వామి ఎర్రోళ్ల తారకం కాసర్ల రామచంద్రం కాసర్ల నరసింహ పాస్టర్ ప్రకాష్ గుప్తా జోజప్ప తదితరులు పాల్గొన్నారు

## కార్యకర్తలకు అండగా ఉంటా పదివేల ఆర్థిక సహాయం

**- అందించిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దైద రవీందర్**



**తొలి అక్షరం/రామన్నపేట ఆగస్టు 13:** నకిరేకల్ నియోజకవర్గ కేంద్రానికి చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన కాంగ్రెస్ మహిళా కార్యకర్త అయిన దీకొండ గోపాల్ రావు బి ధనమ్మల కుమార్తె తేదీ 14బి08బి2025 జరుగున వివాహ ఖర్చులకోసం (పదివేల రూపాయలు) 10000/బి ఆర్థిక సాయం అందజేసిన దైద రవీందర్ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్య దర్శి కార్యకర్తలకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని తెలిపినారు

## గురుకుల పాఠశాలను సందర్శించిన యాదాద్రి జిల్లా అడిషనల్ కలెక్టర్







**తొలి అక్షరం/రామన్నపేట ఆగస్టు 13:** రామన్నపేట మండలం జనంపల్లి గ్రామంలో ఉన్న గురుకుల పాఠశాలను అడిషనల్ కలెక్టర్, (స్థానిక సంస్థలు) సందర్శించి జనంపల్లి లో రెసిడెన్షియల్ కళాశాల ను ఆకస్మిక తనిఖీ చేయటం జరిగింది, విద్యార్ధిని లతో, నీటి సరఫరా, పరిశుభ్ర త గురించి మాట్లాడటం జరిగింది, తరగతి లో విద్యార్థుల ను ప్రశ్నలు వేసి సమాధానాలు రాబట్టి సంత్రుప్తి వ్యక్తం చేయటం జరిగింది, ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణం పరిశీలన చేసి లబ్దిదారులకు త్వరగా పూర్తి చేయాలని పలు సూచనలు చేశారు, మల్టీ పర్పస్ వర్కర్స్ తో , జీతాలు వచ్చాయా అని , శానిటేషన్ మంచిగా చేయాలి అని చెప్పారు. ఈ కార్యక్రమంలో రామన్నపేట ఎంపీడీవో ఏ రాములు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

## నూతన వధూవరులను ఆశీర్వదించిన నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య



**తొలి అక్షరం/రామన్నపేట ఆగస్టు 13:** రామన్నపేట మండలం జనం పెల్లి మాజీ ఎంపీటీసీ వేమవరం సుధీర్ బాబు మేనల్లుడి వివాహము చౌటుప్పల్ లోని బి ఆర్ కె ఫంక్షన్ హాల్ నందు జరగగా మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శు భాకాంక్షలు తెలియజేయడం జరిగింది రామన్నపేట మండలం ఇస్కిల్లా గ్రామానికి చెందిన టిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు పైల ప్రతాప్ రెడ్డి కుమారుడి వివాహము వలిగొండ మండల కేంద్రంలోని దేవిశ్రీ గార్డెన్లో జరగగా మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించడం జరిగింది ఆయన వెంట ఈ కార్యక్రమాలలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పోషబోయిన మల్లేశం మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కంభంపాటి శ్రీనివాస్ మాజీ రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు బొక్క మాధవరెడ్డి మాజీ ఎంపీటీసీ దోమల సతీష్ జిల్లా నాయకులు కన్నెబోయిన బలరాం మాజీ సర్పంచులు రేఖ యాదయ్య బందెల యాదయ్య కోళ్ల స్వామి నాయకులు ఆవుల నరేందర్ కోళ్ల కిషన్ జెట్టి సైదులు గంగుల రాఘవరెడ్డి కావటి లింగయ్య పోషబోయిన భద్రయ్య నక్క నరేందర్ సింగం మల్లేశం నల్ల సైదులు మెడబోయిన మహేష్ బీరం రాంరెడ్డి వల్ల మల్ల అశోక్ ఎడ్ల సురేష్ గట్టు శేఖర్ పోతుల స్వామి సాయి తదితరులు పాల్గొనడం జరిగింది

## బానోత్ వెన్నెల సైకిల్ యాత్ర అభినందనీయం

**● రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ములుగు జిల్లా అధ్యక్షులు బాదం ప్రవీణ్**



**తొలి అక్షరం/ములుగు ఆగస్టు 13 :** మహిళా సాధికారితే ధ్యేయం గా కామారెడ్డి కి చెందిన బానోత్ వెన్నెల చేపట్టిన సైకిల్ యాత్ర అభినందనీయమని రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ములుగు జిల్లా అధ్యక్షులు బాదం ప్రవీణ్ అన్నారు. బానోత్ వెన్నెల కామారెడ్డి నుండి ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రం లో మహిళా సాధికారిత కోసం చెపట్టిన సైకిల్ యాత్ర బుధవారం ములుగు జిల్లా కేంద్రానికి చేరుకుంది. ఈ సందర్భంగా బాదం ప్రవీణ్ వెన్నెల సైకిల్ యాత్ర కి స్వాగతం పలికి సన్మానం చేశారు.అనంతరం బాదం ప్రవీణ్ మాట్లాడుతూ..మహిళా సాధికారత కోసం డిగ్రీ చదువుతున్న వెన్నెల సైకిల్ యాత్ర చేపట్టడం గర్వించదగ్గ విషయమని అన్నారు.ముఖ్యం గా మహిళలకు వెన్నెల స్ఫూర్తి దాయకమని ఆయన కొనియాడారు. వెన్నెల ఖర్చుల నిమిత్తం బాదం ప్రవీణ్ రూ. 1000/ అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన కాంగ్రెస్ నాయకులు మైపాల్ రెడ్డి ఆకుతోట అన్వేష్ తదితరులు పాల్గొన్నారు

## ఆపద కాలంలో లయన్స్ క్లబ్ ఎప్పుడు ముందుంటుంది

**● అధ్యక్షులు డా.రామనర్సయ్య.**



**తొలి అక్షరం/తొర్రుర్, ఆగస్టు 13:** లయన్స్ క్లబ్స్ తొర్రూరు ఆధ్వర్యంలో క్లబ్ అధ్యక్షులు లయన్ డాక్టర్ సూర్నం రామనరసయ్య అధ్యక్షతన తిరుమలగిరి మండలం తొండ గ్రామంలో వర్షపు నీరు ప్రభావిత ప్రాంతంలో 40 కుటుంబాలకు నెలకు సరిపడా నిత్యవసర సరుకులను నాలుగు క్వింటాల బియ్యం, కందిపప్పు, ఆయిల్ ప్యాకెట్స్ ఆలుగడ్డలు ఉల్లిగడ్డలు ఇలా మొదలగు 13 రకాల సరుకులను(40 వేలు) పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా రామ నరసయ్య మాట్లాడుతూ సమాజంలోని అవసరార్థుల కు నిరంతరం సేవలు అందించడమే లయన్స్ క్లబ్ ల లక్ష్యమని, సేవే లక్ష్యంగా లయన్స్ క్లబ్ లు వివిధ రకాల కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ సెక్రటరీ ముడుపు రవీందర్ రెడ్డి , క్లబ్ ట్రెజరర్ వజినపల్లి శ్రీనివాస్ క్లబ్ పాస్ట్ సెక్రెటరీ తమ్మి రమేష్ , క్లబ్ సభ్యులు భోనగిరి వేణు , తిరుమలగిరి తహసిల్దార్ బి హరి ప్రసాద్ నాయబ్ తహసిల్దార్ జాన్ మొహమ్మద్ ఆర్ ఐ జార్జి రెడ్డి పంచాయతీ కార్యదర్శి యాకుబ్ రెడ్డి మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు

## సీజనల్ వ్యాధులకు చెక్ పెట్టాలంటే... ముందస్తు చర్యలే పరిష్కారం.!

**● వర్షా ప్రభావలకు ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి**



**తొలి అక్షరం/షాద్ నగర్,ఆగస్టు 13:** వివిధ రకాల సీజనల్ వ్యాధులు విజృంభించే అవకా శముంది. ముఖ్యంగా టైఫాయిడ్, డెంగీ, మలేరియా, వైరల్ జ్వరాలు ప్రజారోగ్యాన్ని ప్రభావితం చేస్తాయి. ఈ పరిస్థితుల దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండటం అవసరం. ప్ర భుత్వ యంత్రాంగం ఇప్పుడే స్పందించి ముందస్తు చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందని పలువురు విశ్లేషకులు నిపుణులు అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో శానిటేషన్ పరిస్థి తిని మెరుగుపరచాలి. చెత్త, నీటి నిల్వలు, డ్రైనేజీల పరిసరాల్లో యాంత్రిక శుభ్రత చేపట్టాలి. వర్షాలు పడే సమయంలో చెత్త నీటిలో కలసి అనారోగ్యాన్ని విస్తరించే అవకాశం ఉండటంతో మున్సిపాలిటీలు, పంచాయతీ లు వేగంగా స్పందించాలని కోరుతున్నారు. ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా కొన్నిచోట్ల శిథిలమైన ఇళ్లు ప్రమాదకరంగా మారాయి. అలాంటి ఇళ్లను ఖాళీ చేయించి తాత్కాలిక పునరావాస కేంద్రాలు ఏర్పాటు చే యాల్సిన అవసరం ఉంది. ప్రజలను అక్కడకు తరలించి భద్రత కల్పించాలి.అదేవిధంగా ప్రకృతి విపత్తులను ఎదుర్కొనేలా వైద్య శాఖ, వ్యవసాయ శాఖలు, ప్రభు త్వం పటిష్ట చర్యలు చేపట్టాలి. ఏ ప్రాంతంలో ఏ ముప్పు ఎదురవుతుందో ముందుగానే అంచనా వేసి నిపుణుల సూచనల మేరకు వ్యవస్థలు సిద్ధం చేయాలి.పీడిత ప్రాం తాల్లో వైద్య శిబిరాలు, తాత్కాలిక ఆసుపత్రులు, మెడికల్ కిట్లు అందుబాటులో ఉండాలి. పంట నష్టాలనివా రణకు రిస్క్ మేనేజ్మెంట్ చర్యలు తీసుకో వాలి. ఇక వ్యవసాయ రంగాన్ని కూడా ఈ వర్షాలు తీవ్రంగా ప్రభావితం చేస్తున్నాయి. వరి, పంట పొలాల్లో నీరు నిల్వ ఉండటం, విత్తన నాశనం, మట్టిలో తడత వంటి అంశాలతో రైతులు నష్టపోతున్నారు. దీంతో వ్యవసాయ శాఖ అధికారులు వెంటనే స్పందించి, రైతులకు అవగాహన కల్పించాలి. తక్షణ సాంకేతిక సూచనలు అందజెప్పా లి. ఆయా ప్రాంతాల్లో ఏ పంట సాగు చేయాలో, మట్టి పరిస్థితుల ఆధారంగా ఎలాంటి వ్యవసాయ పద్ధతులు అవలంబించాలో వివరించాలి. ప్రభుత్వ విపత్తు నిర్వ హణ శాఖ, గ్రామ స్థాయి అధికారులతో సమన్వయం కలిగిన చర్యలు తీసుకోవాలి. మొత్తానికి... ప్రజల ఆరోగ్య భద్రత, జీవనోపాధిని కాపాడేందుకు ప్రభుత్వం ముందస్తు చర్యలతో పాటు ప్రజలు కూడా తగిన జాగ్ర త్తలు పాటించాలి. పరిశుభ్రత, అవగాహన, మరియు ప్రభుత్వ సహకారం ఈ మూడు కలిసినపుడే సీజనల్ వ్యాధుల్ని, ప్రకృతి విపత్తుల్ని సమర్థంగా ఎదుర్కొనగల తమని నిపుణులు భావిస్తున్నారు.

## యూరియా అందించడంలో విఫలమైన రాష్ట్ర ప్రభుత్వం



**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో ఆగస్టు 13:** రైతాంగం పంటలకు అవసరమగు యూరియా సరఫరా లో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని అఖిల భారత ఐక్య రైతు సంఘం (ఏఐయుకేఎస్) తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి పాయం చిన్న చంద్రన్న అన్నారు. అఖిల భారత ఐక్య రైతు సంఘం మహబూబాబాద్ జిల్లా కార్యవర్గ సమావేశం బుధవారం మహబూబాబాద్ మాస్ లైన్ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు పూనెం ప్రభాకర్ అధ్యక్షతన జరిగింది. చిన్న చంద్రన్న మాట్లాడుతూ రాష్ట్ర,కేంద్ర ప్రభుత్వాలు రైతాంగాన్ని మభ్యపరచటానికి నక్క వినయాలను గోబల్స్ ప్రచారాలకు చేస్తున్నారని ఆరోపించారు. రాష్ట్రానికి రావలసిన కోట పంపించామని కేంద్ర ప్రభుత్వం చెబుతుంటే అది అబద్ధం అని రాష్ట్ర ప్రభుత్వం చెప్పటం ఆ రెండు ప్రభుత్వాలు ద్వంద అవకాశవాద వైఖరికి నిదర్శనం అని అన్నారు. రైతులు జిల్లా వ్యాప్తంగా అనేక మండల కేంద్రాలను రోజుల తరబడి క్యూ లైన్ లో నిలబడుతున్నారు. మావి రైతు అనుకూల ప్రభుత్వాలు చెప్పుకుంటూ అవసరమగు ఎరువులను సకాలంలో అందించడం విఫలమైన ప్రభుత్వంపై రైతాంగ ఉద్యమాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. యుద్ధ ప్రాతిపదికన రైతాంగానికి అవసరమగు యూరియా సరఫరాను గ్రామ,గ్రామాల అందించాలని అన్నారు. రైతాంగం తమ సమస్యల పరిష్కారానికి ఉద్యమానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఆవులకట్టయ్య, ఉపాధ్యక్షులు ఊడుగుల రాములు, జిల్లా కార్యవర్గ సభ్యులు కురసం రంగయ్య, గద్దల వెంకటయ్య, కంగాల పాపయ్య,ఎస్ ఐలయ్య, మోష,యాకయ్య పాల్గొన్నారు.

## భారీ వర్షాల వల్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో ఆగస్టు 13:** భారీ వర్షాల నేపథ్యంలోగార్ల మండలంలోని ఉధృతంగా ప్రవహిస్తున్న మున్నేరు వాగు,రాంపురం చెక్ డ్యామ్ , పరిసరాలను పరిశీలించి, అధికారులకు సూచనలు జారీచేసిన ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకాన్ ఐపీఎస్. మహబూబాబాద్ జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా చెరువులు, వాగులు, కాల్వలు పొంగిపొర్లుతున్నాయి. ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకొని, జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకాన్ ఐపీఎస్ బుధవారం గార్ల చెరువు పరిసర ప్రాంతాలను స్వయంగా సందర్శించి నీటి మట్టం, ప్రవాహం, ప్రమాద సూచన ప్రాంతాలను సమీక్షించారు.ఎస్పీ ప్రజలకు సూచిస్తూ నీటితో నిండిన మడుగులు, చెరువులు, వాగులు, కాల్వలు దాటేందుకు ప్రయత్నించవద్దు.వర్షాల సమయంలో విద్యుత్ తీగలు తెగిపోవడం, చెట్లు కూలడం, రహదారులు దెబ్బతినే అవకాశాలు ఉన్నందున జాగ్రత్తగా ఉండాలి. శిథిలావస్థలో ఉన్న ఇండ్ల నుంచి సురక్షితమైన ప్రాంతానికి వెళ్లాలి అత్యవసరమైతే తప్ప ఇండ్ల నుంచి బయటికి రావద్దు. ఇప్పటికే లోతట్టు ప్రాంతంలో ఉన్నట్లయితే సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలి ,ఎప్పటికప్పుడు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.అత్యవసర పరిస్థితుల్లో వెంటనే స్థానిక పోలీసులకు, డయల్ 100 కి సమాచారం ఇవ్వాలి. స్థానిక పోలీసు అధికారులకు, సిబ్బందికి ఎస్పీ సూచనలు జారీ చేశారు: 1. నీటి మట్టం పెరుగుతున్న ప్రాంతాల్లో క్రమం తప్పకుండా పహారా విధులు నిర్వహించాలి. 2. చెరువులు, వాగులు, బ్రిడ్జ్‌లు వంటి ప్రమాదకర ప్రదేశాల వద్ద తగిన హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలి. 3. అత్యవసర పరిస్థితుల్లో రెస్క్యూ టీమ్‌లు మరియు అవసరమైన పరికరాలను సిద్ధంగా ఉంచాలి. 4. స్థానిక ప్రజలకు మైక్ అనౌన్స్‌మెంట్స్, సోషల్ మీడియా ద్వారా నిరంతర సమాచారం అందించాలి. 5. విపత్తు నిర్వహణ విభాగంతో సమన్వయం చేస్తూ ముందస్తు చర్యలు చేపట్టాలి.ఈ కార్యక్రమంలో డీఎస్పీ తిరుపతి రావు,సర్కిల్ ఇన్స్పెక్టర్ రవికుమార్,గార్ల ఎస్,బయ్యారం ఎస్ఐ, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## అకాల వర్షాల కారణంగా ఎవరు కూడా వాగులు వంకలు దగ్గరికి వెళ్ళకూడదు

**● భారీ వర్షాల కారణంగా మూసి నది పరివాహక ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: వేములపల్లి ఎస్సై డి వెంకటేశ్వర్లు**



**తొలి అక్షరం/మిర్యాలగూడ/ఆగస్టు 13:** వేములపల్లి మండలంలోని మూసి నది పరివాహక ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. ఎవరు కూడా నది ప్రవాహం దగ్గరికి వెళ్ళకూడదు, మండల ప్రజలు భారీ వర్షాల కారణంగా అవసరమైతే తప్ప బయటికి వెళ్ళకూడదు. మూసీ నది వాగు చాలా ఉధృతంగా ప్రవహిస్తుంది కాబట్టి మూసి నది చుట్టుపక్కల గ్రామాల ప్రజలు ఎవరు కూడా చేపల వేటకు గాని, వాగులు వంకలు దగ్గరికి కూడా వెళ్లకూడదని వేములపల్లి ఎస్సై డి వెంకటేశ్వర్లు అన్నారు. ఈ ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆ (పూర్వ) బాల్యమిత్రుల కలయిక

**● పులి అమూల్య, పులి దేవాన్ష్‌ల సారీ, ధోతిల మహోత్సవం.**

**● వేడుకల్లో పాల్గొన్న తొలి అక్షరం రిపోర్టర్ నెక్కొండ మండలం, కొయ్యడ స్రవంతి-సుధాకర్, కూతురు మోక్షిత.**



**తొలిఅక్షరం/నెక్కొండ ఆగస్టు 13:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రానికి చెందిన పులి లావణ్య–రాంబాబు ల పుత్రిక మరియు పుత్రుడు పులి అమూల్య, పులి దేవాన్ష్ ల ఓనీల మరియు ధోతీల ఫంక్షన్ కి హాజరైన చిన్ననాటి బాల్యమిత్రులు మరియు స్నేహితురాలు హాజరైన చిన్ననాటి మిత్రుల యొక్క కుమార్తె,కుమారుల ను ఆశీర్వదించిన బాల్య మిత్రులు, మిత్రురాలు ఆత్మకూరు శ్రీనివాస్, బొడ్డుపల్లి సతీష్( సత్యనారాయణ,) కొయ్యడ సుధాకర్, రాకం రవి, చినూరి స్వామి, కందుల జీవన్ కుమార్, కొయ్యడ వెంకట్, బొడ్డుపల్లి సమ్మయ్య, మిత్రురాలు శైలజ, రజిత, శ్రీవాణి, తిరుమల లక్ష్మీకాంత,నాగేశ్వరి, మరియు బంధు మిత్రులు చిన్నారులను ఆశీర్వదించి,శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ వేడుక కనుల విందుగా కొనసాగింది.

# భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి





**● జిల్లా కేంద్రంలో ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు ● నెంబర్ - 7995074803 నిత్యం అందుబాటులో సిబ్బంది ● అధికారులందరూ ప్రధాన కార్య స్థానంలోనే ఉండాలి ● ఎన్డిఆర్ఎఫ్,పోలీస్, రెవెన్యూ, ఆర్అండ్బి పంచాయతీరాజ్, వైద్య ఆరోగ్యశాఖ, అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో పని చేయాలి ● జిల్లా (ఇన్చార్జి) కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో**

**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో ఆగస్టు 13:** జిల్లాలో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలు, అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ( ఇన్చార్జి )కలెక్టర్ కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో అన్నారు, బుధవారం మహబూబాబాద్– మరిపెడ రోడ్డులోని పురుషోత్తమాయగూడెం బ్రిడ్జి, బైపాస్ రోడ్డును పరిశీలించి గత తేడాది పరివర్షాల వలన వచ్చిన వరదలను దృష్టిలో ఉంచుకొని చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు,మహబూబాబాద్, మరిపెడ పట్టణలలోని లోతట్టు ప్రాంతాలు, పెద్ద చెరువు, బంధం చెరువు, నిజాం చెరువు, తదితర ప్రదేశాలను సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు, పాత భవనాలను గుర్తించి ముందస్తు చర్యలు తీసుకోవాలని అన్నారు,ప్రమాదకరంగా ప్రవహించే, చెరువులు, కుంటల వద్దకు ప్రజలు వెళ్లకుండా అధికారులు అందుబాటులో ఉండి అప్రమత్తం చేయాలని, మత్స్యకారులు చేపల వేటకి వెళ్లరాదని,రైతులు ,రైతు కూలీలు పొలాల వద్దకి వెళ్లకుండా చూడాలని,రాత్రి వర్షం కురిస్తే సహాయక చర్యలు చేపట్టెందుకు రిలీఫ్ క్యాంపులను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు.ప్రతి విభాగం సిబ్బంది సమన్వయంతో కలిసి పనిచేసి భారీ వర్షాల వలన ఆస్తి ప్రాణ నష్టం పశుసంపద నష్టం జరగకుండా ముందస్తు చర్యలు తీసుకొని చక చక్యంగా వ్యవహరించాలన్నారు, జిల్లా కేంద్రంలో ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని నిత్యం అందులో సిబ్బంది అందుబాటులో ఉంటారని భారీ వర్షాలు వరదల కారణంగా ఎలాంటి సమస్యలు వచ్చినా ఆ కంట్రోల్ రూమ్ లో సంప్రదించాలని ఆయన ప్రజలకు సూచించారు,అనంతరం మహాత్మ జ్యోతిరావు పూలే (బాలికల) వసతి గృహాన్ని సందర్శించారు, వర్షాకాలంలో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, రుచికరమైన వేడివేడి ఆహారాన్ని వడ్డించాలని, స్టోర్ గదిని కిచెన్ డైనింగ్ హాల్ స్టడీ రూమ్స్ లను సానిటేషన్ చేయాలని, పిల్లలకు షెడ్యూలు ప్రకారం వైద్య పరీక్షలు నిర్వహించాలని, సూచించారు. స్థానిక తహసిల్దార్లు కృష్ణవేణి, రాజేశ్వరరావు, మున్సిపల్ కమిషనర్లు విజయానంద్, రాజేశ్వర్, ఎంపిడిఓ వేణుగోపాల్, పంచాయతీ , మున్సిపల్ సిబ్బంది తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

# మాట ఇచ్చి నిలబెట్టిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

**● షాద్ నగర్ కోర్ట్ కాంప్లెక్స్‌లో రోడ్డు పనులను పరిశీలించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**



**తొలి అక్షరం/షాద్ నగర్, ఆగస్టు 13:** మాట ఇచ్చాడు నెరవేర్చాడు, న్యాయవాదులు కోరిన వెంటనే షాద్నగర్ కోర్టు కాంప్లెక్స్ లో సీసీ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయించి, రోడ్డు నిర్మాణ పనులకు అనుమతులు ఇప్పించి, అతి తొందరలో కోర్టు కాంప్లెక్స్ లో సిసి రోడ్డు నిర్మాణం పూర్తి అయ్యేవిధంగా తన సంపూర్ణ సహాయ సహకారాలను ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అందించారు. పూర్తి అయిపోయిన సిసి రోడ్డు నిర్మాణ పనులను ఈరోజు ఉదయం ఆయన కోర్టు కాంప్లెక్స్ ను సందర్శించి పూర్తిగా పరిశీలించి పూర్తి సంతృప్తి వ్యక్తం చేశారు. వినతి పత్రం ఇచ్చి రోడ్డు నిర్మాణ పనుల గురించి అడగ్గానే వెంటనే స్పందించి నిధులు మంజూరు చేయించి రోడ్డు నిర్మాణ పనులకు అనుమతులు ఇప్పించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు షాద్నగర్ పట్టణ న్యాయవాద బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నర్వ వేణుగోపాలరావు, ప్రధాన కార్యదర్శి గుండుబాగు శ్రీనివాసరెడ్డి లతోపాటు పట్టణ జూనియర్ మరియు సీనియర్, మహిళా న్యాయవాదులు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలతో పాటు పట్టణ న్యాయవాదులు పాల్గొన్నారు.

# ఎన్పిఆర్డి సంఘానికి మహేష్ మృతి తీరని లోటు

**ఎన్పీఆర్డి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు ఆశన్న గారి భుజంగ రెడ్డి**



**తొలి అక్షరం/ఫరూఖ్ నగర్ ఆగస్టు 13:** రంగారెడ్డి జిల్లా ఫరూఖ్ నగర్ మండలం దేవునిపల్లి గ్రామానికి చెందిన మహేష్ అకాల మరణం ఎన్పిఆర్డి కుటుంబానికి తీరని లోటని ఎన్పీఆర్డి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు ఆశన్న గారి భుజంగ రెడ్డి తీవ్ర విచారం వ్యక్తం చేశారు. మహేష్ దివ్యాంగుల సమస్యల పరిష్కారానికి ఎన్నో పోరాటాలు, ర్యాలీలలో స్ఫూర్తిదాయకంగా పాల్గొన్నాడని, ఎప్పుడూ ముందుండి ఇతరులకు అండగా నిలిచేవాడని గుర్తుచేసుకున్నారు.సమాజంలో దివ్యాంగుల హక్కుల కోసం నిరంతరం మహేష్, తన జీవితం చివరి వరకూ సహచర దివ్యాంగుల కోసం కృషి చేశాడని ఆయన అన్నారు.ఇలాంటి వ్యక్తిని కోల్పోవడం వల్ల సంఘానికి, దివ్యాంగుల ఉద్యమానికి కలిగిన లోటు భర్తీ కానిదని పేర్కొన్నారు.మహేష్ ఆత్మకు శాంతి చేకూరాలని, ఆయన కుటుంబ సభ్యులు ఈ దుఃఖాన్ని అధిగమించేందుకు దేవుడు ధైర్యం ప్రసాదించాలని భుజంగ రెడ్డి ప్రార్థించారు. మహేష్ కృషిని స్మరించుకుంటూ, ఆయన కలలు నెరవేర్చేందుకు ఎన్పిఆర్డి సంఘం కట్టుబడి ఉంటుందని స్పష్టం చేశారు.

# భారీ వర్షాలు నగరాన్ని ముంచేస్తున్న కనీస చర్యలు చేపట్టని కాంగ్రెస్ ప్రభుత్వం

**బిఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్**

**భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలు సురక్షితంగా ఉండాలి.**

**ముంపు ప్రాంతాల్లో ఉన్న ప్రజలు కు బిఆర్ఎస్ పార్టీ, పార్టీ శ్రేణులు అండగా ఉంటాం**



**తొలి అక్షరం/హనుమకొండ ఆగస్ట్ 13:** భారీ వర్షాల నేపథ్యంలో 4వ డివిజన్ జ్యోతి బసు నగర్,5వ డివిజన్ డబ్బాలు పెద్దమోరి, నయీమ్ నగర్ నాలాను బుధవారం సాయంత్రం బిఆర్ఎస్ శ్రేణులతో కలిసి బిఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ సందర్శించారు. అనంతరం మాట్లాడుతూ.. భారీ వర్షాలు నగరాన్ని ముంచెత్తుతున్న ప్రభుత్వం కనీస చర్యలు చేపట్టకపోవడం శోచనీయమని అన్నారు. పేదల కష్టాలు ప్రభుత్వ పెద్దలకు తెలియపరకపోవడం తెలుసుకోకపోవడం వారి చిత్తశుద్ధికి నిదర్శనం అని విమర్శించారు. నగరంలోని బస్తీలు నీట మునిగితే ఇంతవరకు మున్సిపల్ అధికారులు రెవెన్యూ అధికారులు సహాయక చర్యల్లో పాల్గొనడం లేదని అన్నారు.4వ డివిజన్ జ్యోతి బసు నగర్ లో నిలిచిన నీటిని తోడేందుకు జెసిబి పంపమని మున్సిపల్ అధికారులను అడిగితే డీజిల్ లేదని నిర్లక్ష్య సమాధానం ఇచ్చారని ఇది ప్రభుత్వ నిర్లక్ష్యానికి సాక్ష్యం అని అన్నారు. 2020 ప్రాంతంలో నగరం చరిత్రలో ఎన్నడూ చూడని వరదలు చూసిందని నాటి బిఆర్ఎస్ ప్రభుత్వం 250 కోట్ల ప్రత్యేక నిధులు కేటాయించిన విషయాన్ని గుర్తు చేశారు. 75 కోట్లతో సమ్మయ్య నగర్ నాలను డెవలప్మెంట్ చేశామని అందుకే నేడు హనుమకొండ నగరంలోని ప్రాంతాలు సురక్షితంగా ఉన్నాయని తెలిపారు. భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజల అప్రమత్తంగా ఉండాలని ఎవరైనా ఆపదలో ఉంటే బిఆర్ఎస్ శ్రేణులను సంప్రదించాలని ఓరుగల్లు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు బొంగు అశోక్ యాదవ్,సుంకు నర్సింగ్ రావు,మాజీ కార్పొరేటర్ జోరిక రమేష్, నాయకులు మనోజ్ కుమార్, సదాంత్,ప్రణయ్,రామ్మూర్తి, జయరాం,దశరథ్,మనోజ్, శ్యామ్,మహమూద్,రామ్ చందర్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# హర్‌ఘర్ తిరంగా కార్యక్రమంలో జాతీయ పతాకాన్ని తన నివాసంలో ఎగరవేసిన నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి

**ప్రతి ఇంటి పైన జాతీయ జెండాను ఎగరవేద్దాం దేశ భక్తిని చాటుకుందాం**



**తొలి అక్షరం/షాద్ నగర్, ఆగస్టు 13:** హర్‌ఘర్‌తిరంగా కార్యక్రమంలో జాతీయ పతాకాన్ని తన నివాసంలో ఎగరవేసిన నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి. ఈ సందర్భముగా మాట్లాడుతూ మోదీ జీ నాయకత్వంలో ప్రారంభమైన హర్‌ఘర్‌తిరంగా ఉద్యమం, దేశ ఐక్యత సూత్రం మరియు దేశభక్తి భావనతో దేశాన్ని మరింత శక్తివంతం చేసే ప్రజా ఉద్యమంగా మారింది. ఈ కార్యక్రమం అనేకమంది స్వాతంత్ర్య సమరయోధులు తమ త్యాగం, దీక్ష, అంకితభావంతో స్వతంత్ర భారత స్వప్నాన్ని సాకారం చేయడానికి చేసిన కృషిని మనకు గుర్తు చేస్తుంది అని అన్నారు. ప్రతి భారతీయుడు ఇంటి వద్ద జాతీయ పతాకాన్ని ఎగర వేసి, ఈ దేశభక్తి ఉత్సవంలో భాగస్వాములు కావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అని అన్నారు . ఈ కార్యక్రమములో బీజేఎం రాష్ట్ర కార్యదర్శి ప్యాట అశోక్ చెట్ల వెంకటేష్, పట్టణ అధ్యక్షుడు హరిభూషణ్,ప్రశాంత్ ముదిరాజ్ ,మల్చలం మురళి ,బోయ కుర్మయ్య,గజ్జల ప్రవీణ్ రమేష్, సాయి, రాము,శివ శంకర్ లింగం, పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన త్రిపుర గవర్నర్ నల్లు ఇంద్రసేనారెడ్డి



**తొలి అక్షరం/షాద్ నగర్, ఆగస్టు 13:** హైదరాబాద్ కూకట్పల్లి నైనా కన్వెన్షన్ సెంటర్లో జరిగిన పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి సోదరుడి కుమార్తె వివాహ మహోత్సవానికి హాజరైన త్రిపుర గవర్నర్ నల్లు ఇంద్రసేనారెడ్డి. ఈ సందర్భంగా నూతన వధూవరులను ఆశీర్వదించి దీవించారు. వారితోపాటు ఎమ్మెల్సీ అంజిరెడ్డి, బిజెపి రాష్ట్ర నాయకులు గురువారెడ్డి, నాయకులు గిరివర్ధన్ రెడ్డి, షాద్ నగర్ బిజెపి నాయకులు ఉన్నారు.

# ప్రశాంత్ నగర్‌లో పోచమ్మ తల్లికి బోనాల సమర్పణ



**తొలి అక్షరం/కాజీపేట ఆగస్టు13:** కాజీపేట ప్రశాంత్ నగర్ కాలనీలోని పోచమ్మ తల్లికి బోనాలను సమర్పించిన నార్లగిరి సంపత్ మరియు వారి కుటుంబ సభ్యులు ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా బిజెపి పార్టీ సీనియర్ నాయకులు మాజీ కార్పొరేటర్ నార్లగిరి రామలింగం మరియు బిఆర్ఎస్ పార్టీ మాజీ జిల్లా కార్యదర్శి నార్ల గిరి రమేష్ పాల్గొన్నారు. అనంతరం మాట్లాడుతూ హనుమకొండ కాజీపేట ప్రజలు ఎల్లప్పుడూ సుఖసంతోషాలతో ఉండాలని తల్లిని మనసా వాచా కోరుకోవడం జరిగిందని రానున్న రోజుల్లో ప్రతి ఒక్కరికి సుఖ సంతోషాలతో ఉండాలని అమ్మవారిని వేడుకోవడం జరిగింది. నార్ల గిరి యాదగిరి,బిఆర్ఎస్ నాయకులు శంకర్, రవి, కుమార్ స్వామి, దశరథం తదితరులు పాల్గొన్నారు.

# దొంగ మారిండు ఇదేంది అనుకొని పరేషాన్ కాకండి

**తొలి అక్షరం/రామన్నపేట ఆగస్టు 13:** దొంగ దొంగగనే ఉన్నడు కానీ వాడి రూపం మారింది వాడి పని విధానం మారింది కష్టపడి తాళాలు తలుపులు పగలగొట్టే పని మారింది రాత్రుల్లు ఎవరూ లేంది చూసి దోపిడి చేసే కష్టం మారింది బాజాప్తుగా 24/7 నీ ముందే నిన్ను దోచుకునే కొత్త దొంగ తయారయ్యిండు కాదు కాదు మనమే తయరయ్యేలా చేసాం.. మన అమాయకత్వంతో మన తెలివితక్కువ ఆలోచనలతో మనమే వాడిని మనల్ని తేలికగా దోచుకునే మనల్ని నిలువునా దోచుకునే కొత్త దొంగలా మార్చాం.. కంప్యూటర్లను వాడి మనదంతా తనది చేసుకునే సైబర్ దొంగకు పురుడు పోసాం.. ఈ కొత్త దొంగలు డిజిటల్ అరెస్ట్ అనే ఆయుధంతోనీ బలహీనతలను ఆసరా చేసుకొని నీ కష్టార్జితాన్ని తమదిగ చేసుకుంటరు.. అమ్మాయిల ఫోటోలు వీడియోలతోహనీట్రాపులు చేసి భయపెడుతరు బ్లాక్ మెయిల్ చేస్తరు ఉన్నదంతా గుంజుతరు నిన్ను తాకకుండానే నీకు కనిపించకుండానే నిన్ను దోచేస్తరు నీ సర్వస్వం స్వాహా చేస్తరు.. జర పైలం.. ఈ సైబర్ దొంగలు దూరాన కూసోని నీ పోన్లను నీ గాడ్జెట్లను హాక్ చేసి నిన్ను కంట్రోల్లోకి తీసుకొంటరు నీ కష్టార్జితం ఖతం చేస్తరులాటరీ వచ్చిందని బహుమతొచ్చిందని లింకు పంపుతేనో ఫోను చేస్తేనో ఆలోచన లేకుండా త్రపడే మన మూర?త్వమే వాళ్ళ ఆయుధమై మనం నిలువు దోపిడికిబలవుతున్నం..ఇప్పటికైన కళ్ళు తెరుద్దాం..తెలివిగా ప్రవర్తిద్దాం మనలో గూడు కట్టుకున్నదురాశను దూరం చేసుకుందాం..ఫ్రీగా వస్తే తీసేసుకుందామనేమన మనస్తత్వాన్నిమార్చుకుందాం..సైబర్ దొంగల వలలో పడిమోసపోకుండా జాగ్రత్త పడదాండాక్టర్ ఫిరోజ్ ఖాన్ ప్రొఫెసర్ కాకతీయ యూనివర్సిటీ



# యువతపై పంజా విసిరే నార్కో టెర్రరిజం ముప్పును అరికడదాం






**తొలి అక్షరం/షాద్ నగర్, ఆగస్టు 13:** నార్కో టెర్రరిజం యువశక్తిపై పెను ముప్పు నార్కో టెర్రరిజం దేశ యువతను కబళించే ఈ అఘాయిత్యం నిర్మూలనకు తెలంగాణ ప్రభుత్వం యుద్ధకాండ ప్రాతిపదికన చర్యలు చేపట్టింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా ఈ సమస్యను సవాల్‌గా స్వీకరించి, "డ్రగ్ ఫ్రీ తెలంగాణ" లక్ష్యంతో అన్ని స్థాయిల్లో సమగ్ర కార్యాచరణను అమలు చేస్తున్నారు. పెను సవాల్‌గా నార్కో టెర్రరిజం ప్రపంచవ్యాప్తంగా మత్తు పదార్థాలు యువతను బానిసలుగా మార్చుతున్నాయి. భారతదేశం, తన అపారమైన యువ జనాభాతో, అంతర్జాతీయ డ్రగ్ మాఫియాకు ప్రధాన లక్ష్యంగా మారింది. సముద్ర మార్గాలు, డ్రోన్లు, సరిహద్దు రాష్ట్రాల ద్వారా మత్తు పదార్థాలు చొరబడుతున్నాయి. దారుణంగా, పాఠశాలలు, కళాశాలల వద్ద గంజాయి, సింథటిక్ డ్రగ్స్‌ను ఉచితంగా అందించి యువతను వ్యసన ఊబిలోకి లాగే కుట్రలు బయటపడుతున్నాయి.తెలంగాణ ప్రభుత్వం యొక్క కఠిన చర్యలుఈ నేపథ్యంలో, సీఎం రేవంత్ రెడ్డి హైదరాబాద్‌లో ఈగల్ (ఎలైట్ యాక్షన్ గ్రూప్ ఫర్ డ్రగ్ లా ఎన్ఫోర్స్మెంట్) అనే ప్రత్యేక యాంటీ–డ్రగ్ విభాగాన్ని ఏర్పాటు చేశారు.రవీందర్ రెడ్డి అసిస్టెంట్ ప్రొఫెసర్ అఫ్ ఎకనామిక్స్ ఈ సందర్భంగా మాట్లాడుతూ విభాగం డ్రగ్ సరఫరా నెట్‌వర్క్‌లను ధ్వంసం చేయడం, వినియోగదారులను పట్టుకోవడం, రిహాబిలిటేషన్ సెంటర్ల ద్వారా బాధితులను సాధారణ జీవితంలోకి తిరిగి తీసుకురావడం లక్ష్యంగా పనిచేస్తోంది.డ్రగ్స్ రకాలు మరియు వాటి విస్తృతి మత్తు పదార్థాలు సహజ (గంజాయి, హాష్ ఆయిల్, కోకా) మరియు సింథటిక్ (కొకైన్, హెరాయిన్, ఎల్ఎస్‌డీ, ఎస్టాసీ, ఫెంటానిల్) రూపాల్లో విస్తరిస్తున్నాయి. ఈ డ్రగ్స్ విద్యార్థులు, ఉద్యోగులు, సాఫ్ట్‌వేర్ ఇంజినీర్లు, వైద్యులు, మహిళలు, చిన్నారులు అనే తేడా లేకుండా అందరినీ వ్యసనపరులుగా మార్చుతున్నాయి. గుండె, కాలేయం, శ్వాసకోశ సమస్యలు, రోగ నిరోధక శక్తి క్షీణత.మానసిక ఆందోళన, డిప్రెషన్, ఆత్మహత్యా ఆలోచనలు, ఏకాగ్రత నష్టం.సామాజికం: కుటుంబ విభేదాలు, సామాజిక గౌరవం కోల్పోవడం, నేరప్రవృత్తి.చట్టపరంగా కఠిన శిక్షలు, భారీ జరిమానాలు, జైలు శిక్షలు.నివారణ చర్యలుతెలంగాణలో 26 ప్రభుత్వ డీ–అడిక్షన్ సెంటర్లు, 11 కేంద్ర ప్రభుత్వ సహకారంతో నడిచే రిహాబిలిటేషన్ సెంటర్లు పనిచేస్తున్నాయి. టీజీ నాబ్ సహకారంతో 1908 హెల్ప్‌లైన్ ద్వారా సహాయం అందుబాటులో ఉంది. పాఠశాలలు, కళాశాలల్లో యాంటీ–డ్రగ్ ప్రతిజ్ఞ కార్యక్రమాలు నిర్వహిస్తూ అవగాహన కల్పిస్తున్నారు.ముఖ్య సూచనలువిద్య మరియు అవగాహన పెంపొందించడం.కుటుంబ బంధాలను బలోపేతం చేయడం.సామాజిక వనరులను సమర్థంగా వినియోగించడం.రిహాబిలిటేషన్ సెంటర్ల ద్వారా సమగ్ర చికిత్స అందించడం.సమాజ బాధ్యతడ్రగ్ ముప్పును ఎదుర్కోవడం ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాదు.ప్రతి పౌరుడు సమాజ రక్షణలో భాగస్వామ్యం కావాలి. అప్పుడే ఆరోగ్యవంతమైన, శక్తివంతమైన తెలంగాణను నిర్మించగలం.

# భూధార్ నెంబర్ల కేటాయింపునకు ప్రణాళికలు రూపొందించాలి

- మ్యుటేషన్ల ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలి
- వినియోగదారులకు సౌకర్యవంతంగా ఇంటిగ్రేటెడ్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు
- నెలాఖరులోగా ఇందిరమ్మ ఇండ్ల ప్రారంభోత్సవం
- రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖల సమీక్షలో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి



**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),ఆగస్టు13:** రాష్ట్రవ్యాప్తంగా భూములకు భూధార్ నెంబర్ల కేటాయింపునకు అవసరమైన ప్రణాళికలు రూపొందించాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు.కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖలపై ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి బుధవారం సాయంత్రం సమీక్ష నిర్వహించారు. రెవెన్యూ సదస్సుల్లో వారసత్వ, ఇతర మ్యుటేషన్లకు సంబంధించి స్వీకరించిన దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలని సీఎం సూచించారు. లైసెన్డ్ సర్వేయర్లు సర్వే చేసిన అనంతరం రెగ్యులర్ సర్వేయర్లు వాటిని స్క్రూటినీ చేసేలా చూడాలని ఆదేశించారు. కోర్ అర్బన్ ఏరియాలో నూతనంగా నిర్మించనున్న 10 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల నమూనాలను సీఎం పరిశీలించారు. ప్రతి కార్యాలయంలో పార్కింగ్, క్యాంటీన్, ఇతర మౌలిక వసతులు ఉండాలని కార్యాయాలూ పూర్తిగా ప్రజలకు స్నేహపూర్వక వాతావరణంలో సౌకర్యవంతంగా ఉండేలా చూడాలని సీఎం సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా పలు జిల్లాల్లో పెద్ద సంఖ్యలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పూర్తయిందని అధికారులు సీఎం దృష్టికి తీసుకెళ్లారు. ఈ నెలాఖరులోగా ఇందిరమ్మ ఇండ్ల ప్రారంభోత్సవానికి ఏర్పాట్లు చేయాలని ముఖ్యమంత్రి వారికి సూచించారు.హైదరాబాద్ నగరంలోని హౌసింగ్ బోర్డుతో జాయింట్ వెంచర్‌గా ఉన్న ప్రాజెక్టుల్లోని సమస్యలను త్వరగా పరిష్కరించాలని సీఎం అధికారులకు సూచించారు.సమీక్షలో రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీఎం ముఖ్య కార్యదర్శులు వి.శేషాద్రి, కె.ఎస్.శ్రీనివాసరాజు,సీఎం కార్యదర్శి మాణిక్ రాజ్, సీసీఎల్ఏ కార్యదర్శి డి.ఎస్.లోకేశ్ కుమార్, రిజిస్ట్రేషన్లు,స్టాంపుల ప్రత్యేక కార్యదర్శి రాజీవ్ గాంధీ హనుమంతు,గృహ నిర్మాణ శాఖ ప్రత్యేక కార్యదర్శి వి.పి.గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన కేంద్ర ఖాదీ,చిన్న పరిశ్రమల పూర్వ డైరెక్టర్ ఈగ మల్లేశం



**తొలి అక్షరం/వర్ధన్నపేట,ఆగస్టు13:** నూతన వధూవరులను కేంద్ర ఖాదీ,చిన్న పరిశ్రమల పూర్వ డైరెక్టర్ ఈగ మల్లేశం ఆశీర్వదించారు. బుధవారం అంబాల రోడ్,పిఎస్ఆర్ గార్డెన్స్ లో జరిగిన తిప్పని రజిత - సాంబయ్య దంపతుల ఏకైక కుమార్తె సాహితి- అనిల్ వివాహానికి కేంద్ర ఖాదీ మరియు చిన్న పరిశ్రమల పూర్వ డైరెక్టర్ ఈగ మల్లేశంహాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో వరంగల్ మాజీ డిప్యూటీ మేయర్ కక్కె సారయ్య, రవి, నాగరాజు,సంపత్,సుధాకర్, కరిమిల్ల సంపత్ రావు, భూషబోయిన సంపత్ యాదవ్, పింగళి రమేష్ రెడ్డి, రాజు, వినోద్, తదితరులు పాల్గొన్నారు

# విద్యుత్ షాక్‌తో మృతి చెందిన కూలీ కుటుంబాన్ని ఆదుకోవాలని వినతి

- ఎన్హెచ్ఆర్ఎస్జెఎస్ఎస్సిఐ జాతీయ అధ్యక్షుడు మంగళపల్లి హుస్సేన్



**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),ఆగస్టు13:** విద్యుత్ షాక్‌తో మృతి చెందిన కూలీ మంగళపల్లి పెంటయ్య కుటుంబాన్ని ఆదుకోవాలని నేషనల్ హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ సోషల్ సర్వీస్ ఫర్ చేంజ్ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షుడు మంగళపల్లి హుస్సేన్ డివిజనల్ అధికారికి వినతిపత్రం సమర్పించారు. వివరాల్లోకి వెళితే, తొర్రూర్ పట్టణం, ఆరో వార్డులోని అంబేద్కర్ నగర్‌కు చెందిన మంగళపల్లి పెంటయ్య (తండ్రి ముత్తయ్య) టెంట్ హౌస్‌లో కూలీగా పనిచేసేవాడు.ఆగస్టు 9న ఉదయం 9:20 గంటలకు టెంట్ వేస్తున్న సమయంలో పక్కనే ఉన్న 33 కేవీ విద్యుత్ లైన్ తాకడంతో హై వోల్టేజ్ షాక్‌కు గురయ్యాడు.దీంతో ఆయన శరీరం 97 శాతం కాలిపోయింది. వెంటనే అతడిని వరంగల్‌లోని ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు.అక్కడ చికిత్స పొందుతూ ఆగస్టు 13న తెల్లవారుజామున 3.24 గంటలకు మృతి చెందాడు. ఈ ఘటనపై మంగళపల్లి హుస్సేన్ మాట్లాడుతూ...సంఘటన స్థలాన్ని పరిశీలించి తక్షణమే తగు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులైన డీఈ రవి,ఏఈ చలపతిరావులను కోరారు.నిరుపేద కుటుంబానికి చెందిన పెంటయ్య కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. మృతుడి చిన్న కుమారుడు సూరి, రాష్ట్ర కమిటీ సభ్యులు గంధం లాలయ్య, అడ్వకేట్ ధర్మారం శ్రీధర్, మహబూబాబాద్ జిల్లా కమిటీ సభ్యులు గాదే కృష్ణ, మాజీ ఎంపీటీసీ ఆశయ్య, వెంకన్న, శేఖర్, నాగరాజు, దయాకర్, పళ్ళ నాగరాజు, రామచందర్, చంద్రయ్య పాల్గొన్నారు.

## పేదరికాన్ని జయించాలంటే

# విద్య ఒక్కటే ఏకైక మార్గం

- విద్యార్థి దశనుంచే లక్ష్యాన్ని ఎంచుకొని ఆ దిశగా పట్టుదలతో కృషి చేయాలి
- ఎఫెక్ట్ చిల్డ్రన్స్,హెచ్ఐవితో జీవిస్తున్న పిల్లలకు అండగా లోడీ సాంఘిక సేవా సంస్థ
- లోడీ సాంఘిక సేవా సంస్థ డైరెక్టర్ ఫాదర్ సింగారెడ్డి ఇన్నారెడ్డి






**తొలి అక్షరం/వర్ధన్నపేట,ఆగస్టు13:** విద్యతోనే బంగారు భవిష్యత్తు సాధ్యమవుతుందని, విద్యార్థి దశనుంచే లక్ష్యాన్ని ఎంచుకొని ఆ దిశగా పట్టుదలతో కృషి చేయాలని పేదరికం నుంచి బయట పడాలంటే విద్య ఒక్కటే ఏకైక మార్గమని లోడీ సాంఘిక సేవా సంస్థ డైరెక్టర్ ఫాదర్ సింగారెడ్డి ఇన్నారెడ్డి అన్నారు.బుధవారం కాజీపేట ఫాతిమా నగర్ లోని లోడీ సాంఘిక సేవా సంస్థ ఆధ్వర్యంలో 50 మంది ఎఫెక్ట్ చిల్డ్రన్స్,హెచ్ఐవితో జీవిస్తున్న కుటుంబాలలోని పాజిటివ్ పిల్లలు 150 మందికి న్యూట్రిషన్ తో పాటు ఎడ్యుకేషనల్ సపోర్ట్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా లోడీ సాంఘిక సేవా సంస్థ డైరెక్టర్ ఫాదర్ ఇన్నారెడ్డి హాజరై విద్యార్థులకు న్యూట్రిషన్, ఎడ్యుకేషన్ సపోర్ట్ అందజేశారు.ఈ సందర్భంగా ఫాదర్ ఇన్నారెడ్డి మాట్లాడుతూ లోడి సాంఘిక సేవా సంస్థ ఆధ్వర్యంలో ప్రతి రెండు నెలలకు ఒకసారి ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.లోడి సాంఘిక సేవా సంస్థ విద్యార్థులకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని అన్నారు.ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకొని ప్రతి విద్యార్థి జీవితంలో సవాళ్లను స్వీకరించి తమ భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలని సూచించారు. విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు తరగతిగదుల్లోనే నిర్మాణమవుతుందన్నారు.ప్రతి విద్యార్థి శ్రద్ధగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదుగాలన్నారు. అదేవిదంగా సామాజిక మాధ్యమాలలో మంచిని గ్రహించి చెడును వదిలేయాలని ఉత్తమ పౌరులుగా నిలవాలని సూచించారు. ప్రోగ్రాం కోఆర్డినేటర్ వీరబాబు,సురేష్, కార్యకర్తలు శిరీష,అనిత లు మానిటరింగ్ చేశారు.

# సీజనల్ వ్యాధుల నియంత్రణపై ప్రత్యేక దృష్టి





- ఐఏఎస్ వాసం వెంకటేశ్వర్ రెడ్డి



**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),ఆగస్టు13:** వర్షాకాలం నేపథ్యంలో సీజనల్ వ్యాధుల వ్యాప్తిని అరికట్టడానికి అధికారులు అప్రమత్తంగా ఉండాలని, ప్రజల్లో అవగాహన కల్పించాలని తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ప్రాజెక్ట్ డైరెక్టర్ వాసం వెంకటేశ్వర్ రెడ్డి (ఐఏఎస్) అన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ఉమ్మడి వరంగల్ జిల్లాలకు ప్రత్యేక అది.కారిగా నియమితులైన ఆయన బుధవారం వరంగల్‌లో జిల్లా వైద్యాధికారి డాక్టర్ బి. సాంబశివరావుతో కలిసి ఎంజీఎం ఆసుపత్రి, చింతల్‌లోని పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన ఎంజీఎం ఆసుపత్రిలోని ఫీవర్ వార్డు, ఐసీటీసీ కేంద్రం, బ్లడ్ బ్యాంక్, ఫార్మసీలను తనిఖీ చేశారు.అనంతరం చింతల్ యూపీహెచ్‌సీని సందర్శించి రికార్డులను పరిశీలించారు.డెంగ్యూ బారిన పడిన నజియా అనే మహిళ కుటుంబ సభ్యులతో మాట్లాడి వారికి అందిస్తున్న చికిత్స గురించి అడిగి తెలుసుకున్నారు. అధికారులతో మాట్లాడుతూ, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం, నీరు నిల్వ ఉండకుండా చూడటం, డ్రై డే పాటించడం ద్వారా సీజనల్ వ్యాధులను గణనీయంగా తగ్గించవచ్చని వెంకటేశ్వర్ రెడ్డి సూచించారు. వైద్య, మున్సిపల్, పంచాయతీ అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆయన స్పష్టం చేశారు. పాఠశాలలు, హాస్టళ్ళలో విద్యార్థులకు ఫీవర్ సర్వే నిర్వహించి, అవసరమైన వారికి పరీక్షలు చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా డీఎంహెచ్ఓ డాక్టర్ బి. సాంబశివరావు మాట్లాడుతూ....జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రత్యేక బృందాలతో సీజనల్ వ్యాధుల నియంత్రణ చర్యలను పర్యవేక్షిస్తున్నామని తెలిపారు. సమీక్ష సమావేశాలు నిర్వహిస్తూ, క్షేత్ర స్థాయిలో పర్యటనలు చేస్తున్నామని అన్నారు. డిప్యూటీ డైరెక్టర్ నాగార్జున, ఎంజీఎం సూపరింటెండెంట్ డాక్టర్ కిషోర్,డిప్యూటీ డీఎం హెచ్ఓ డాక్టర్ ప్రకాష్, ఆర్ఎంఓ డాక్టర్ అశ్విన్ తదితరులు పాల్గొన్నారు.

# సైలెన్సర్లు మార్పు చేస్తే క్రిమినల్ చర్యలు

- ట్రాఫిక్ ఏసీపీ సత్యనారాయణ




**తొలి అక్షరం/హన్మకొండ ఆగస్టు 13:** సైలెన్సర్లు మార్పు చేసి వాహనం నడిపితే క్రిమినల్ చర్యలు తీసుకుంటామని ట్రాఫిక్ ఏసీపీ హెచ్చరించా రు వరంగల్ ట్రై సిటీ లోని వరంగల్, హన్మకొండ, కాజీపేట ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ల పరిధిలో ట్రాఫిక్ పోలీసుల తనిఖీల్లో స్వాధీనం చేసుకున్న అధిక శబ్దం వచ్చే సైలెన్సర్లతో రాకెట్ నమూనాతో వరంగల్ పోలీస్ కమిషన రేట్ కార్యాలయం ట్రాఫిక్ జంక్షన్ లో ఏర్పాటు చేసిన పైలాన్ బుధవారం ట్రాఫిక్ ఏసీపీ ఆవిష్కరించారు. అధిక శబ్దం వచ్చే సైలెన్సర్ల ను నేరమని యువతకు గుర్తు చేసేందుకు గాను స్వాధీనం చేసుకున్న సైలెన్సర్లతో రాకెట్ పైలాన్ ఏర్పాటు చేయడం జరిగిందని వరంగల్ ట్రై సిటీ పరిధిలో 2024 సంవత్సరం లో మొత్తం 1246 సైలెన్సర్లను స్వాధీనం చేసుకోవడం జరిగింది. ఇందులో హన్మకొండ లో 557, వరంగల్ 335, కాజీపేట లో 354 సైలెన్సర్లను ట్రాఫిక్ పోలీసులు స్వాధీనం చేసుకోగా, 2025 ప్రారంభం నుండి ఇప్పటి వరకు ట్రాఫిక్ పోలీసులు 592 సైలెన్సర్లను స్వాధీనం చేసుకున్నారు. ఇందులో హన్మకొండ 242, వరంగల్ 85, కాజిపేట లో 265 సైలెన్సర్లను స్వాధీనం చేసుకోవడం జరిగిందని ఏసీపీ పేర్కొన్నా రు. ఇపైలాన్ ఆవిష్కరణ కార్యక్రమంలో హన్మకొండ ట్రాఫిక్ ఇన్స్ స్పెక్టర్ సీతారెడ్డి పాల్గొన్నారు.